# ప్రజాశక్తి




సోమవారం 3 జులై 2023 | 8 పేజీలు | ఎన్‌టిఆర్ | కృష్ణా


### పునరావాసం కల్పించే వరకు

# పోరుబాటే...


ఉంగుటూరులో సాగుతున్న పాదయాత్ర

- పోలవరం పోరుకేక మహాపాదయాత్రకు విశేష ఆదరణ
- బాపులపాడు, ఉంగుటూరు, గన్నవరంలో ఘనస్వాగతం
- వైసిపి, టిడిపి నాయకుల సంఘీభావం
- ఆశా, అంగన్వాడీ ఉద్యోగుల మద్దతు

**ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి, గన్నవరం**

గతంలో ఇచ్చిన హామీ మేరకు పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు రూ.10 లక్షలు, భూములకు రూ.ఐదు లక్షలు చొప్పున పరిహారం ఇవ్వాల్సిందేనని వైసిసి ప్రభుత్వాన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలవరం పోరుకేక మహా పాదయాత్రకు కృష్ణాజిల్లాలో అడుగడుగునా ఘనస్వాగతం లభిస్తోంది. బాపులపాడు మండలంలో ఆదివారం 13వ బృందం పర్యటించింది. మండుటెడను, వేడిగాలలను సైతం లెక్కచేయకుండా ముందుకు సాగింది. గ్రామ గ్రామాన పేదలు, రైతులు, కూలీలు, టిడిపి, వైసిపి నాయకులు యాత్రపై పూలవర్షం కురిపించారు. నిర్వాసితుల పోరాటానికి తమ మద్దతు ప్రకటించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు నేతృత్వంలో సాగుతున్న యాత్ర బాపులపాడు మండలం హనుమాన్ జంక్షన్ నుంచి ఆదివారం బయలుదేరింది. వీరవల్లి ముఖద్వారం వద్దకు రాగానే తెలుగు రైతు రాష్ట్ర నాయకులు గుండపనేని ఉమావరప్రసాద్ స్వాగతం పలికి సంఘీభావం ప్రకటించారు. గ్రామంలోని సచివాలయం సెంటర్లో ఆశా వర్కర్లు, అంగన్వాడీ ఉద్యోగులు స్వాగతం పలికారు. అనంతరం ఎన్టీఆర్ బొమ్మ సెంటర్‌లో వైసిపి నాయకులు కృష్ణప్రసాద్, చిలకపాటి పద్మనాభరావు, ఇతర రైతు నాయకులు, గ్రామ పెద్దలు యాత్రకు పూలతో స్వాగతం పలికారు. యాత్ర బృందానికి మజ్జిగ, మంచి నీరు అందించారు. అంగన్వాడీ, ఆశా ఉద్యోగులు యాత్ర సారధి శ్రీనివాసరావును కలిసి తమ మద్దతు తెలిపారు. కోడూరుపాడు (మిగతా 6లో)


గన్నవరంలో యాత్రకు పూల వర్షంతో స్వాగతం

## ప్రశాంతంగా యుపిఎస్‌సి పరీక్షలు

**ప్రజాశక్తి-ఎడ్యుకేషన్**

యూనియన్ పబ్లిక్ సర్వీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్, అకౌంట్స్ ఆఫీసర్, అసిస్టెంట్ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ పరీక్షను ప్రశాంతంగా నిర్వహించినట్లు ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డిల్లీరావు తెలిపారు. నగరంలోని శ్రీ దుర్గా మల్లేశ్వరి సిద్ధార్థ మహిళ కళాశాల పరీక్షా కేంద్రాన్ని ఆదివారం కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉదయం నిర్వహించిన పరీక్షకు 7,890 మంది అభ్యర్థులకు గాను 2,519 మంది, మధ్యాహ్నం నిర్వహించిన పరీక్షకు 7,955 మంది అభ్యర్థులకు 2,432 మంది పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు. నగరంలో 17 కేంద్రాల్లో పరీక్ష నిర్వహించినట్లు చెప్పారు. పరీక్షలకు నియమించిన 780 మంది ఇన్విజిలేటర్లు, 17 మంది వెన్యూ సూపర్వైజర్లు సమన్వయంతో పరీక్షలను విజయవంతంగా నిర్వహించామన్నారు. అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పరీక్ష కేంద్రాలలో అన్ని మౌలిక వసతులు కల్పించామన్నారు. పరీక్షల ఓవరాల్ ఇన్స్పెక్టింగ్ అధికారిగా జాయింట్ కలెక్టర్ పి.సంపత్‌కుమార్, కస్టోడియన్ అధికారిగా వ్యవహరించిన డిఆర్వో కె.మోహన్‌కుమార్ పరీక్షల నిర్వహణను ఎప్పటికప్పుడు కలెక్టరేటోని కంట్రోల్ రూమ్ ద్వారా రెవెన్యూ అధికారులు పర్యవేక్షించారన్నారు. నగరంలోని పిబి సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల, బిషప్ హాజరయ్య కళాశాల పరీక్ష కేంద్రాలను జెసి పి.సంపత్‌కుమార్, నారాయణ జూనియర్ కళాశాల, కేబీసీ జిల్లా పరిషత్ హైస్కూల్, చైతన్య ఇంటర్నేషనల్ ఒలంపియాడ్ స్కూల్ పరిష కేంద్రాలను సబ్ కలెక్టర్ అదితిసింగ్ పరిశీలించారు.


పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ డిల్లీరావు



## పైసలిస్తేనే ఫైలు కదిలేది

### విద్యాశాఖ రూటే సప'రేటు'

**ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)**

విద్యాశాఖలో ఏ ఫైలు కదలాలన్నా పైసలు ఇవ్వాల్సిందేనన్న ఆరోపణలు ఉపాధ్యాయ వర్గాల నుండి పెద్దఎత్తున వినబడుతున్నాయి. మార్గదర్శులుగా ఉండే ఉపాధ్యాయులకు ప్రాతినిధ్యం వహిస్తున్న విద్యాశాఖలోనే ఇలాంటి పరిస్థితి ఉంటే ఇక తమ సమస్యలు ఎవరికి చెప్పుకోవాలని ఉపాధ్యాయ వర్గాలు ప్రశ్నిస్తున్నాయి. ప్రభుత్వశాఖల్లో విద్య శాఖ ఒక కీలకమైన శాఖ ఈ శాఖ పరిధిలో జిల్లాలో వేలాదిమంది ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తుంటారు. ప్రతి నిత్యం ఉపాధ్యాయులు విద్యాశాఖలో ఏదో ఓ పనిపై శాఖకు వస్తుంటారు. ఇక్కడ పని అయ్యేందుకు ఏ ఫైలు కదలలన్నా పైసలు ఇవ్వాల్సిందేనని ఉపాధ్యాయ వర్గాలు ఆరోపిస్తున్నారు. ఇవ్వకపోతే ఫైలు కదలదని చర్చించుకుంటున్నారు. కొత్త ప్రయివేట్ స్కూల్స్ అనుమతులకు ఒక రేటు, రెన్యువల్‌కి ఓ రేటు, స్వచ్ఛంద ఉద్యోగ విరమణ ఫైల్స్‌కు ఓ రేటు పెట్టి మరీ వసూలు చేస్తున్నట్లు పెద్ద ఎత్తున గుసగుసలు వినిపిస్తున్నాయి. వారి పనులు చేయించుకునేందుకు కొంతమంది ఉపాధ్యాయులు వారు అడిగింది సమర్పించి వారి పనులు చక్కబెట్టుకుంటున్నట్లు విమర్శలు లేకపోలేదు. విద్యాశాఖలోని కొంతమంది అధికారులు, సిబ్బంది వచ్చిన ఫైళ్లన్నీ తొక్కిపెట్టి మరి ముడుపులు వసూలు చేస్తున్నట్లు పెద్ద ఎత్తున ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వారు అడిగింది ఇవ్వకపోతే సమయానికి అవ్వాల్సిన ఫైళ్లు కూడా అవ్వవనే విమర్శలు విన బడుతున్నాయి. ఇందుకు ఉదాహరణ స్వచ్ఛంద ఉద్యోగ విరమణ ఫైళ్లే నిదర్శనమని తెలుస్తోంది. ఎవరైనా స్వచ్ఛంద పదవీ విరమణ చేయాలంటే నిబంధనలన్నీ పూర్తి చేసి మూడు నెలల ముందుగా దరఖాస్తు పెట్టుకుంటారు. ఈ మూడు నెలల కాలంలో వారు పెట్టుకున్న దరఖాస్తులను పరిశీలించి అన్నీ సక్రమంగా ఉంటే వారి స్వచ్ఛంద ఉద్యోగ విరమణకు అనుమతులు మంజూరు చేయాల్సి ఉంటుంది. విద్యా శాఖలో మాత్రం అందుకు విరుద్ధంగా (మిగతా 6లో)

## ఎయిర్‌పోర్టులో రాహుల్‌కు ఘనస్వాగతం

**ప్రజాశక్తి-గన్నవరం:** తెలంగాణా రాష్ట్రం ఖమ్మం నగరంలో ఆదివారం జరిగిన జనగర్జన సభలో కాంగ్రెస్ జాతీయ నేత రాహుల్ గాంధీ పాల్గొన్నారు. ఢిల్లీ నుండి ప్రత్యేక విమానంలో గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్నారు. విమానాశ్రయం నుండే ప్రత్యేక హెలికాప్టర్లో ఖమ్మం వెళ్లారు. ఎయిర్‌పోర్టులో రాహుల్ గాంధీకి ఏపీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు ,తెలంగాణ ఐసీసీ సెక్రటరీ మణిక్యరావు ఠాకరే, సీనియర్ నేతలు కె.వి.పి.రామచంద్రరావు, జేడీ శీలం, సుంకర పద్మశ్రీ స్వాగతం పలికారు. తెలంగాణా సీఎల్పీ నేత భట్టీ విక్రమార్క 109 రోజుల పాటు పీపుల్స్ మార్చ్ పాదయాత్ర నిర్వహించారు. ఆదివారం జరిగిన జనగర్జన సభకు ముఖ్యఅతిథిగా రాహుల్‌గాంధీ హాజరయ్యారు.


ఎయిర్‌పోర్టులో రాహుల్ గాంధీ

## భూకబ్జాపై ఫిర్యాదు

**ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం :** ఇబ్రహీంపట్నంలోని ఒక ఉపాధ్యాయుడు తనభూమి కబ్జా చేసే ప్రయత్నం చేశాడని ఓ వ్యక్తి ఇబ్రహీంపట్నం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పశ్చిమ ఇబ్రహీంపట్నంకు చెందిన షేక్ మీరా హుస్సేన్ కీ తల్లిదండ్రులు నుంచి కొంత భూమిరాగా దానిని ఇటీవల తన భార్యపేరు మీద రిజిస్ట్రేషన్ చేశారు. వారు ఆ భూమిని రత్నాకరావు, బాబురావులకు లీజు నిమిత్తం ఇచ్చారు. అదే భూమిని ఇబ్రహీంపట్నంకు చెందిన వ్యక్తి కబ్జాకు ప్రయత్నం చేశాడని షేక్ మీరా హుస్సేన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ పి.శ్రీను తెలిపారు.

## ఆలయంలో చోరీ

**ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు :** మండలంలోని ముండ్లపాడు గ్రామ అడ్డరోడ్డు వద్ద వేం చేసి యున్న శ్రీ కాలభైరవ ఆలయంలో శనివారం అర్ధరాత్రి దొంగలు బీభత్సం సృష్టించారు. సేకరించిన సమాచారం ప్రకారం 65వ జాతీయ రహదారి వెంబడి ముండ్ల పాడు అడ్డ రోడ్డు దగ్గర గల శ్రీ కాల భైరవ ఆలయం నందు గుర్తు తెలియని దుండగులు అర్ధరాత్రి ఆలయం గేట్లు, సీసీ కెమెరాలు ధ్వంసం చేసి ఆలయంలోనికి చొరబడి వెండి వస్తువులు, పలు పూజ రకాల వస్తువులను అపహరించారు. భక్తులు చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



## గాడిపర్తి వెంకటేశ్వర్లుకు నివాళి

**ప్రజాశక్తి- నందిగామ :** నందిగామ పట్టణ శివారు హనుమంతుపాలెంలో స్థానిక తెదేపా నేతలతో కలిసి మాజీ వార్డ్ నెంబర్ గాడిపర్తి వెంకటేశ్వర్లు పెద్దకర్మ కార్యక్రమంలో నందిగామ మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత నాయకులు గాడిపర్తి రామకష్ణ, మాజీ వార్డ్ నెంబరు మంద రాణి తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్తుకు గ్యారంటీ

**ప్రజాశక్తి-జగ్గయ్యపేట :** మండలంలోని రామచంద్రునిపేట గ్రామంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు మరియు గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో శనివారం రాత్రి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీరాం రాజగోపాల్ పాల్గొన్నారు. ముందుగా అభిమానులు సైకిల్ ను రాజగోపాల్ కి అందజేసి ఆహ్వానించారు. అనంతరం ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు మరియు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీలంకమ్మకు సారె

**ప్రజాశక్తి-అవనిగడ్డ :** అవనిగడ్డలో వేంచేసియున్న శ్రీ లంకమ్మ అమ్మవారి ఆలయం ఆదివారం ఒకే కుటుంబానికి చెందిన 17 మంది ఘటం బిందెలు అమ్మవారికి ఆషాడం చేరాసారే సమర్పించడంతో ఆలయ ప్రాంగణమంతా దద్దరిల్లింది. ఇంత పెద్ద మొత్తంలో ఒకేసారి ఒకే కుటుంబానికి చెందినవారు. ఘటం బిందెలు సమర్పించి మొక్కుబడులు చెల్లించటం 40 సంవత్సరాల చరిత్రలో ఇదే మొదటిసారి తీన్మార్ డప్పులతో ప్రభలు కట్టుకొని చిందులు వేస్తూ రంగులు జల్లుకుంటూ వాయిద్యాలకు అనుగుణంగా నత్యాలు చేస్తూ మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం అంతా భక్తులతో కిక్కిరిసిపోయింది. అమ్మవారిని దర్శించుకుని ఎందుకు వచ్చిన భక్తులను ఈ సంఘటన ఉత్తేజపరిచింది.

# మృతురాలి కుటుంబసభ్యులకు సాయం



**ప్రజాశక్తి- నందిగామ :** నందిగామ పట్టణంలోని 7 వ వార్డుకు చెందిన శీలం రాజారావు- సుమతి కుమార్తె శీలం దివ్య (24) గత మూడు రోజుల క్రితం కెఎంఆర్ ఆసుపత్రి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి విజయవాడ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మతి చెందగా శనివారం రాత్రి వారి కుటుంబ సభ్యులను శాసనమండలి సభ్యులు మొండితోక అరుణ్ కుమార్ పరామర్శించి ఓదార్చారు .అనంతరం ఎంఎల్సి మొండితోక అరుణ్ కుమార్ తన సొంత నిధుల నుండి రూ.50 వేల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. శీలం రాజారావు రెండవ కుమార్తెకు వాలంటీర్ గా అవకాశం కల్పిస్తామని, తీవ్ర విషాదంలో ఉన్న వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని మొండితోక అరుణ్ కుమార్ చెప్పారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు మన్నెం దాసు, పిల్లి జయరాజు, యార్లగడ్డ సత్యనారాయణ ప్రసాద్, బెజవాడ రాజశేఖర్, పరిమి కిషోర్ తదితరులు పాల్గొన్నారు .

# మీటింగ్ హాలు నిర్మాణానికి శంకుస్థాపన



**ప్రజాశక్తి- ఎ.కొండూరు :** ఎన్టీఆర్ జిల్లా ఏ కొండూరు మండలంలోని మత్రియా తండా పంచాయతీ పరిధిలో గల ఆశ్రమ పాఠశాల నందు రూ 95 లక్షల రూపాయలతో నూతన మీటింగ్ హాల్ నిర్మాణానికి ఆదివారం గ్రామ సర్పంచ్ ఝాన్సీ అధ్యక్షతన విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శ్రీనివాస్ నాని, ఏ కొండూరు మండల పార్టీ అధ్యక్షుడు గడ్డి కష్ణారెడ్డి తో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా కేశినేని శ్రీనివాస్ మాట్లాడుతూ విజయవాడ పార్లమెంట్ పరిధిలోగా ప్రతి గ్రామానికి తన వంతు కషిగా సొంత పార్లమెంట్ నిధులతో అభివద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు అదేవిధంగా ఆశ్రమ పాఠశాలలో నూతన మీటింగ్ హాల్ నిర్మాణం కొరకు గత మూడు నెలల క్రిందట గిరిజన గిరిజన సంఘం నాయకులు బి గోపిరాజు బి.పిక్ల నాయక్ బి బీమా అజ్మీర ప్రసాద్ నాయక్ విజయవాడ తన కార్యాలయంలో కలిసి మీటింగ్ హాల్ నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరగా రూ 95 లక్షల రూపాయలు నిధులను భవనానికి కేటాయించడం జరిగిందని ఆయన అన్నారు అలానే పార్లమెంట్ పరిధిలో ఉన్న ప్రతి గ్రామానికి తాగునీటి ఎద్దడి నివారణ కొరకు ఐదువేల లీటర్ల కెపాసిటీ కలిగిన మంచినీటి ట్యాంకర్లను అందజేశామన్నారు. అలానే మండలంలో ఉన్న కిడ్నీ బాధితుల సమస్య సత్వర పరిష్కార దిశగా కేంద్ర పెద్దలతో మాట్లాడుతున్నామని, త్వరలోనే ఏ కొండూరు మండలంలోని అన్ని తండాలలో ఐసిఎంఆర్ బందం చేత ప్రతి ఒక్కరి దగ్గర రక్త నమూనాలను సేకరించి వ్యాధి తీవ్రతను అంచనా వేసి సమస్య పరిష్కార దిశగా ముందుకు వెళతామని ఆయన అన్నారు. జల జీవన్ మిషన్ ద్వారా ఏ కొండూరు మండలానికి ప్రతి ఇంటికి శుద్ధమైన కష్ణా జలాలను అందించడమే తన లక్ష్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామి దాసు, తిరువూరు నియోజకవర్గ ఇన్చార్జ్ శావల దేవత్, మాజీ ఏఎంసీ చైర్మన్ అలవాల రమేష్ రెడ్డి, మాజీ ఎంపీపీ వాసం మునియా, వీ డేవిడ్ రాజు పాల్గొన్నారు.

# నక్కలంపేట సొసైటీ అధ్యక్ష పదవికి నెమలిపురి రాజీనామా



**ప్రజాశక్తి-కంచికచర్ల :** కంచికచర్ల మండలం నక్కలంపేట సొసైటీ అధ్యక్షుడు నెమలిపురి అమ్మారావు (గాంధీ) తన పదవికి, వైసిపి పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఆదివారం ఆయన నక్కలంపేటలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నందిగామ నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ వ్యవహార శైలి నచ్చక మనస్తాపం చెంది రెండు పదవులకు రాజీనామా చేస్తున్నట్లు పేర్కొన్నారు. మొదట నుండి కాంగ్రెస్ పార్టీ లో క్రియాశీలకంగా పనిచేశానన్నారు. వైయస్ రాజశేఖరరెడ్డి మరణానంతరం వైసిపి లోకి చేరామన్నారు. 2019 లో నందిగామ లో వైసిపి గెలిచాక, ఈ ప్రభుత్వం హయాంలో తమ పట్ల అధినాయకత్వం చులకనగా వ్యవహరించారన్నారు. సొసైటీ అధ్యక్ష పదవికి రాజీనామా పత్రాలను సంబంధించిన అధికారులకు పంపుతున్నట్లు తెలిపారు.

## శాకాంబరీ దేవిగా దర్శనం

**ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు :** స్థానిక శ్రీ తిరుపతమ్మ అమ్మవారు,, సహా దేవతామూర్తులు శాకాంబరీ దేవిగా ఆదివారం భక్తులకు దర్శనమిచ్చారు. ఆషాడం మాసం సందర్భంగా ప్రతి ఏడాది నిర్వహిస్తున్న సంప్రదాయ పద్ధతిలో తొలి ఆషాడం మాసం ఆదివారం ను పురస్కరించుకుని దేవస్థానం ఆధ్వర్యంలో శాకాంబరీ ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ డిప్యూటీ కలెక్టర్ కె. రమేష్ నాయుడు ఆదేశాలు మేరకు ఆలయ అధికారులు, చైర్మన్ చెన్న కేశవ రావు ధర్మకర్తలు లు ఈ శాకాంబరీ అలంకరణలను పర్యవేక్షించి సంకల్ప పూజలు నిర్వహించారు. ఆలయంలోని శ్రీ గోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవారు తో సహా పరవరా దేవత మూర్తులను, ఆలయ ప్రాంగణంలో, రాజగోపురం లు, బేడ మండపం లను, ఆలయ అర్చకులు పచ్చటి ఆకుకూరలు, మామిడి తోరణాలు, అరటి బోదెల్లు, కొబ్బరి ఆకులు, వివిధ రకాల తాజా కూరగాయలు,పండ్లు, పలు రంగుల్లో రక రకాలుగా శోభాయమానం గా అలంకరణలో చూడ ముచ్చటగా అందంగా తీర్చిదిద్దారు. పలువురు భక్తులు అందించిన విరాళాల రూపంలో స్వీకరించి మరికొంత మంది దాతలు సహాయ సహకారాలతో దాదాపు 20 టన్నుల కూరగాయలను ఈ శాకాంబరీ ఉత్సవాలకు వినియోగించారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు, జిల్లాలోని ప్రజలు, గ్రామస్తులు శాకాంబరీ దేవి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాలు సందర్భంగా వివిధ రకాల కూరగాయలతో ప్రత్యేకంగా వండిన కదంబ ప్రసాదాలను భక్తులకు పంపిణీ చేశారు. అలాగే రాత్రి శ్రీ గోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఉత్సవ విగ్రహాలను అమ్మవారి రథం పై గ్రామ పుర వీధుల్లో గ్రామోత్సవం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ అధికారులు సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-జగ్గయ్యపేట :** పట్టణ సమీపంలోని విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ క్వార్టర్స్ వద్దగల నాగ సత్యమ్మ అమ్మవారి కి ఆషాడ మాసం ఆదివారాన్ని పురస్కరించుకొని అమ్మవారిని శాకంబరిగా అలంకరించారు. ఆలయ అర్చకులు. టి ఏల్ .ఎన్ ఆచార్యులు, కష్ణ భరద్వాజ్ ల ఆధ్వర్యంలో అమ్మవారికి ఉదయం పంచామత అభిషేకాలు అనంతరం వివిధ రకాల కూరగాయలు పళ్ళు తో అమ్మవారికి శాఖంబరి అలంకారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వి, ఎస్, పి, జే ఎల్ ఎం ఇన్చార్జ్ బి యు వి ఎన్ రాజు, ఆలయ కమిటీ పి ఆర్ కె రాజు, ఉద్యోగ ప్రముఖులు శ్రీనివాసరావు, పెద్ద సంఖ్యలో భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

## కొండాలమ్మకు బోనం సమర్పణ

**ప్రజాశక్తి-జగ్గయ్యపేట :** మండలంలోని రామ చంద్రునిపేట గ్రామ సర్పంచ్ మద్దుల రామకష్ణ ఆదివారం గ్రామ ప్రజలతో కలిసి ప్రతి ఏటా ఆనవాయితీగా కొండాలమ్మకు బోనం సమర్పించి వర్షాలు సమద్ధిగా కురిసి రైతుల సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ సమీపంలో ఉన్న అడవి కొండాలమ్మ తల్లికి గ్రామస్తులు జలాభిషేకం నిర్వహించి బోనాలు సమర్పించారని సర్పంచ్ తెలియజేశారు. పాడిపంటలతో గ్రామ సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు.

# ప్రమాదాలకు నెలవుగా స్కూల్ జోన్లు

- ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రుల వినతి




**ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం :** ఇబ్రహీంపట్నం నుంచి భద్రాచలం వెళ్లే జాతీయ రహదారిపై కొండపల్లి వద్ద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికలు) ఎదురుగా డిఏవి స్కూల్ ఉండటంతో నిత్యం విద్యార్థుల కోలాహలం ఉండటంతో ఆరోడ్డుపై ప్రమాదాలకు నిలువుగా మారింది. నిత్యం ఈ జాతీయ రహదారిపై వాహనాలు అతి వేగంగా ప్రయాణం చేస్తుంటాయి. పాఠశాల తెరిచే సమయంలో మరియు వదిలే సమయంలో విద్యార్థులు రోడ్లపైకి వచ్చే క్రమంలో ప్రమాదాలు జరుగుతున్నాయి. గతంలో అనేకసార్లు ఇక్కడ ప్రమాదాలు జరిగాయి. పాఠశాల విజ్ఞాపన మేరకు గతంలో ఇబ్రహీంపట్నం సీఐ శ్రీను చొరవతో అక్కడ సిబ్బందిని ఏర్పాటు చేశారు. కానీ ప్రస్తుతం సిబ్బంది లేకపోవడంతో మళ్లీ కథ మొదలు కొచ్చింది. పాఠశాలలు మొదలయ్యే సమయంలోనే ఎన్‌టిటిపిఎస్ ఉద్యోగులు కూడా విధులకు వెళ్తుండడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. దీనిపై పోలీసు అధికారులు జాతీయ రహదారి అధికారులు స్పందించి పాఠశాల సమయంలో ప్రమాదాలు జరగకుండా ఏర్పాట్లు చేయవలసిందిగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. స్కూల్ జోన్ ఉన్నప్పటికీ అక్కడ ఎటువంటి స్కూల్ జోన్ బోర్డులు గాని ఇతర సూచికలు గాని ఏర్పాటు చేయకపోవడంపై తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# వైసీపీ అరాచకాలను తిప్పికొట్టాలి : కొల్లు



మాట్లాడుతున్న మాజీ మంత్రి కొల్లు రవీంద్ర

**ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) :** జగన్మోహన్ రెడ్డి మళ్ళీ అధికారంలోకి రావడానికి ఎన్ని అడ్డదారులు ఉన్నాయో అన్ని తొక్కుతున్నారని మాజీ మంత్రి టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు కొల్లు రవీంద్ర ఆరోపించారు. స్థానిక నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో ఓటర్ జాబితాలోని అవకతవకలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రవీంద్ర మాట్లాడుతూ జగన్ మోహన్‌రెడ్డి ఇప్పటివరకు, భయపెట్టారు, కేసులు పెట్టారు, ఆస్తులు దోచుకున్నారు, అయినప్పటికీ తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఎక్కడ వారికి తలొగ్గలేదని, ఇంకా కసితో వారి దుర్మార్గాలను ఎదుర్కొన్నారన్నారు. జగన్మోహన్‌రెడ్డికి ఇంకా ఓటమి తప్పదని తెలిసి ఓట్ల తొలగింపుకు పాల్పడుతున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులవి, కార్యకర్తల, సానుభూతి పరుల ఓట్లు తొలగించడం, ఒకచోటు నుండి మరో చోటికి మార్చడం వంటి అక్రమాలకు పాల్పడుతున్నారన్నారు. అధికారులు కూడా వారికి సహకరిస్తున్నా రన్నారు. ఈ కుట్రలను తెలుగుదేశం పార్టీ శ్రేణులు దీటుగా ఎదుర్కోవాలని పిలుపు నిచ్చారు. వైసీపీ అరాచకాలను, కుట్రలను ధీటుగా ఎదుర్కొని జగన్‌కు దీటుగా సమాధానం చెప్పాలన్నారు. దీంతోపాటు మహానాడులో చంద్రబాబు ప్రకటించిన మేనిఫెస్టోను తెలుగుదేశం పార్టీ శ్రేణులు ప్రజలలోకి విస్తతంగా తీసుకువెళ్లాల్సిన బాధ్యత మనపై ఉన్నదని గుర్తు చేశాడు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బాబా ప్రసాద్, పార్టీ అధ్యక్ష కార్యదర్శులు ఇలియాస్ పాషా, పిప్పల్లా కాంతా రావు, కార్పొరేటర్లు రాళ్ల కొట్టు రాము, సుధాకర్, అనితా పాల్గొన్నారు.



భూమికోడును పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే రావి


## భూమికోడు డ్రైన్ పరిశీలన

**ప్రజాశక్తి-గుడివాడ :** జూలై నెల వచ్చినప్పటికి రైతులకు సాగునీరు రాకపోవడం వల్ల రైతులు అనేక ఇబ్బందుకు పడుతున్నారని, ఇంకా ఎంతకాలం రైతులను జగన్‌మోహనరెడ్డి ప్రభుత్వం మోసం చేస్తుందని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం నందివాడ మండలం రామాపురం సెంటర్ వద్ద పూర్తిగా పూడుకుపోయిన భూమి కోడు డ్రైన్‌ని సర్పంచ్ కాకర్ల సురేష్‌తో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రైతులను ప్రభుత్వం ఇబ్బందిపెట్టడం తగదన్నారు. వెంటేనే భూమి కోడు డ్రైనేను బాగుచేయాలని, లేని ప్రక్షంలో రైతులతో కలసి పోరాటం చేస్తామని హెచ్చారించారు. ఈ కార్యక్రమంలో నందివాడ టిడిపి నాయకలు, రైతులు పాల్గొన్నారు.

## యూనిఫాం సివిల్ కోడ్ ఆలోచన విరమించుకోవాలి

**ప్రజాశక్తి-చల్లపల్లి :** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తక్షణమే యూనిఫామ్ సివిల్ కోడ్ అమలు ఆలోచన మానుకోవాలని ముస్లిం ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు షేక్ మౌలాలి విజ్ఞప్తి చేశారు. ఆదివారం సాయంత్రం చల్లపల్లిలో ముస్లింలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. బీజేపీ ఆలోచన ప్రకారం యూనిఫామ్ సివిల్ కోడ్ అమలులోకి వస్తే దేశంలో అనేక మతాలకు ఇబ్బంది కలుగుతుందన్నారు. భిన్నత్వంలో ఏకత్వంలాంటి లౌకిక భారతదేశంలో మత సామరస్యాన్ని, పరమత సహనాన్ని కాపాడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రతి ముస్లిం, మైనారిటీ మతాల వారు ఈ యూనిఫామ్ సివిల్ కోడ్ అమలును వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ఐక్య వేదిక జిల్లా లీగల్ అడ్వైజర్ మహమ్మద్ మస్తాన్, నాయకులు మహబూబ్ బాషా, బాషు భాయ్, షేక్ నబీ ఘోరీ పాల్గొన్నారు.

# రీ సర్వేను సద్వినియోగించుకోండి : తహశీల్దార్



**ప్రజాశక్తి పెదపారుపూడి :** మండలంలోని యలమర్రు, వెంట్రప్రగడ గ్రామాలలో భూమి రీ సర్వే జరుగుతున్న ందున ఆయా గ్రామ రైతులు తమ పొలాలలోని చిన్న చిన్న సమస్యలు ఉన్నయెడల దస్తావేజురులను లేదా పట్టాదారు పాసుపుస్తకాలను స్థానిక గ్రామ రెవెన్యూ కార్యాలయంలో సంప్రదించి రి సర్వేలో సరి చేయించుకోవాలని తహసిల్దార్ వి. నాగభూషణం ఆదివారం అన్నారు. అలాగే (కౌలు రైతులు) భూమి సాగు రైతులు సిసిఆర్సి పత్రం కొరకు మండలంలోని వీఆర్వోలకు దరఖాస్తు చేసుకోవాలని కౌలు రైతులకు సూచించారు. జగనన్న సురక్ష పథకంలో భాగంగా ఏ రోజు వచ్చిన అర్జీలను ఆరోజు పూర్తి చేసి జగనన్న సురక్ష క్యాంపు సభలలో 11 రకాల ధ్రువపత్రాలను ఎటువంటి రుసుము లేకుండా అధికారులు చేతుల మీదగా అందించేందుకు గ్రామ వాలంటీర్ల ద్వారా అర్జీలను సేకరించి వెనువెంటనే ధవపత్రాలను పూర్తిచేసిన అర్జీలను అధికారుల చేతి మీదగా అందించాలని తహసిల్దార్ సూచించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు, వీఆర్ఏలు, తదితరులు పాల్గొన్నారు.



## నేత్రాలు దానం

**ప్రజాశక్తి-గుడివాడ :** పలు సేవా కార్యక్రమాలు నిర్వహించే కొనకళ్ళ సీతయ్య, సతీమణి నేత్రాలు దానం చేశారు. ఆదివారం కొనకళ్ళ సీతయ్య చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అధినేత కొనకళ్ళ సీతయ్య సతీమణి వెంకటేశ్వరమ్మ అనారోగ్యంతో మృతిచెందగా అమె నేత్రలను అగర్వాల్ హాస్పిటల్ వైద్య నిపుణుడు యుగంధర్ నేత్రాలను సేకరించారు. వెంకటేశ్వరమ్మ భౌతికకాయానికి టిడిపి నాయకులు వెనిగండ్ల రాము, ఐఎంఏ జాతీయ నాయకులు డాక్టర్ వల్లూరుపల్లి సుబ్రహ్మణ్యేశ్వర రావు, వ్యాపారవేత్త నుగలాపు సురేష్, లయన్స్ క్లబ్, వాకర్స్ అసోసియేషన్‌లు వెంకటేశ్వరమ్మ భౌతికాయానికి నివాళులర్పించి, సీతయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## హంసలదీవిలో పర్యాటకుల సందడి

**ప్రజాశక్తి కోడూరు :** హంసలదీవి సాగర తీరానికి ఆదివారం పర్యాటకులు పెద్ద సంఖ్యలో విచ్చేశారు. పాలకాయతిప్ప కరకట్ట వద్ద ఏర్పాటుచేసిన చెక్పోస్ట్ వద్ద అటవీ శాఖ అధికారులు, మెరైన్ పోలీసులు, కోడూరు పోలీసులు అనుమానం వచ్చినం వాహనాలను తనిఖీ చేస్తూ బీచ్ వద్దకు అనుమతించారు. సాయంత్రం వేళ పర్యాటకులు పిల్లలతో ఆనందంగా గడిపారు. సాగర తీరం వెంట మెరైన్ పోలీసులు గస్తీ నిర్వహించి పర్యాటకులకు అవగాహన కల్పించారు.



పర్యాటకులకు సూచనలిస్తున్న పోలీసులు

# మహిళలకు కుట్టు శిక్షణ ప్రారంభం



**ప్రజాశక్తి-గుడివాడ :** టిడిపి అధినేత చంద్రబాబు అలోచన విధనంతో మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకే స్త్రీ శక్తి కార్యక్రమాన్ని గుడ్‌మెన్‌పేటలో ఏర్పాటు చేశామని ఎన్ఆర్ఐ టిడిపి నాయకుడు వెనిగండ్ల రాము అన్నారు. ఆదివారం స్థానిక గుడ్‌మెన్ పేటలోని వాటర్ ట్యాంక్ సమీపంలో వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో స్త్రీ శక్తి పేరుతో మహిళలకు కుట్టు శిక్షణ, స్వయం ఉపాధి కల్పన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ టిడిపి మొదటి మేనిఫేస్ట్‌లో ప్రకటించిన విధంగా గుడివాడలో స్త్రీ శక్తి కార్యక్రమం ద్వారా కుట్టు శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేసి మహిళలకు ఉచితంగా శిక్షణ ఇచ్చి వారిని ప్రోత్సహించడం జరుగుతుందన్నారు.రానున్న రోజుల్లో టిడిపి అధ్వర్యంలో గుడివాడ నియోజకవర్గంలో ఇటువంటి ప్రాజెక్టులు మరిన్ని తీసుకొచ్చి మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు తన వంతు కషి చేస్తానన్నారు. శిక్షణ కాలం పూర్తయిన ప్రతి ఒక్కరికి సర్టిఫికెట్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. సర్టిఫికెట్లు పొందిన ప్రతి ఒక్కరికి పని కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఫాస్టర్ వేశపోగు విజయబాబు, తుమ్మలపల్లి,శంకరంపాడు సర్పంచ్‌లు రాధాకష్ణ, కైలే సుబ్బారావు, టిడిపి నాయకులు తులసి రాణి, నిమ్మగడ్డ సత్యసాయి, బొంబాయి శీను, జోన్స్, దయానంద, ఏసుపాదం, సురేంద్ర, పాపారావు, తదితరులు, పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

**ప్రజాశక్తి-చల్లపల్లి :** చల్లపల్లి పడమర వీధికి చెందిన గొరిపర్తి గణేష్(23) అనే యువకుడు రోడ్డు ప్రమాదంలో మరణించినట్లు చల్లపల్లి సిఐ బీబీ రవికుమార్ తెలిపారు. మోపిదేవి వార్పు వద్ద ఆదివారం ఎస్సై పద్మతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చల్లపల్లి పడమర వీధికి చెందిన గొరిపర్తి గణేష్ శనివారం అర్ధరాత్రి అవనిగడ్డ వైపు నుండి చల్లపల్లి కరకట్ట మీదుగా వస్తూ ఉండగా కే కొత్తపాలెం సమీపంలో టైర్ పంచర్ కావడంతో బైక్ అదుపుతప్పి రోడ్డుపై పడటంతో తలకు తీవ్రమైన గాయాలు కావడంతో మరణించినట్లు తెలిపారు. స్థానికులు అందించిన సమాచారం మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాద స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించినట్లు తెలిపారు. చల్లపల్లి కు చెందిన వ్యక్తి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసామన్నారు. పంచనామా నిమిత్తం మతుడి భౌతిక దేహాన్ని అవనిగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. పంచరామానంతరం మతుని దేహాన్ని బంధువులకు అప్పగిస్తామని తెలిపారు.



మంటలు అర్పుతున్న ఫైర్ సిబ్బంది

## తృటిలో తప్పిన పెనుప్రమాదం

**ప్రజాశక్తి-గుడివాడ :** గుడివాడ న్యూ బైపాస్ రోడ్డులో తటిలో పేను ప్రమాదం తప్పింది. ఆదివారం విద్యుత్ వైర్లు తగిలి గడ్డి లారీలో మంటలు చెలరేగడంతో స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. మంటలు రోడ్డు వెంబడి దుకాణాలకు వ్యాపించకుండా డ్రైవర్ సమయస్ఫూర్తితో లారీని ఖాళీ ప్రదేశానికి తీసుకువెళ్లి నిలుపుదల చేయడంతో ప్రమాద తీవ్రత తగ్గింది. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటా హుటిన ఘటన ప్రాంతానికి చేరుకొని మంటలను అదుపు చేశారు.

## వేణుగోపాల్ కుటుంబానికి పలువురు పరామర్శ

**ప్రజాశక్తి-అవనిగడ్డ :** ఇటీవల అనారోగ్యంతో మతి చెందిన జనసేన పార్టీ ఉమ్మడి జిల్లాల అధికార ప్రతినిధి రాయిపూడి వేణుగోపాల్ తల్లి అన్నపూర్ణమ్మ మృతికి పలువురు మత్స్యకార సంఘం నాయకులతోపాటు జనసేన పార్టీ నాయకులు వేణుగోపాల్ కుటుంబాన్ని పరామర్శించారు. ఆదివారం వేణుగోపాల్ ఇంటికి వెళ్లిన ఆంధ్రప్రదేశ్ సంప్రదాయ మత్స్యకారుల సేవా సంఘం ప్రధాన కార్యదర్శి లకనం నాగాంజనేయులు, ఆ సంఘం నాయకులు నాగిడి తాతారావు లంకే శ్రీనివాస వప్రసాద్, వాటి పల్లి బిక్షాలు రాయపూడి కుటుంబాన్ని పరామర్శించి వారి తల్లి మతికి సంతాపం తెలిపారు. అదేవిధంగా జనసేన పార్టీ నాయకులు జిల్లా సంయుక్త కార్యదర్శి పద్యాల వెంకటప్రసాద్, జిల్లా కార్యదర్శి గాజుల శంకర్రావు, ప్రేమాల మురళి, మస్తాన్, లక నం రామాంజనేయులు, అవనిగడ్డ మండల పార్టీ అధ్యక్షులు గుడివాడ శేషుబాబు, రాయపూడి కుటుంబాన్ని పరామర్శించి వారి తల్లి చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించారు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.



# నాడు వైఎస్..నేడు జగన్ అవే తప్పుల కొనసాగింపు

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు



మాట్లాడుతున్న వై.వెంకటేశ్వరరావు



ఉద్యమానికి విరాళాన్ని అందజేస్తున్న నాయకుడు

**ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి, గన్నవరం :** నిర్వాసితుల సమస్యలపై పాలక పార్టీలు నోరు మెదపడం లేదు. పోలవరం ప్రాజెక్టులో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని చెప్పడం తప్ప వీళ్ళు చేస్తుంది ఏమీ లేదు. నిర్వాసితుల విషయంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేసిన తప్పునే జగన్మోహన్ రెడ్డి కొనసాగిస్తున్నారు. రాష్ట్ర విభజన సందర్భంగా పోలవరం జాతీయ ప్రాజెక్టు అని ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వం దాని నిర్మాణానికి అయ్యే ఖర్చులు పూర్తిగా ఇవ్వాల్సిన అవసరం ఉంది. బిజెపి ప్రభుత్వం దాని గురించి మాట్లాడటం లేదు. నిధులు కేటాయించకుండా రైతులు, రాష్ట్ర ప్రజలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పెద్ద ఎత్తున మోసం చేసింది. దీనికి వ్యతిరేకంగా వైసిపి గానీ టిడిపి గానీ నోరు మెదపడం లేదు. ప్రతిపక్ష పార్టీలన్నింటినీ కలుపుకుని కేంద్రంపై ఒత్తిడి తేవాల్సివుంది. టీడీపీ నాయకులు పాదయాత్రలు, బస్సు యాత్రలు చేస్తున్నారే గాని నిర్వాసితుల గురించి మాట్లాడిన పాపాన పోవడం లేదు. పోలవరం ప్రాజెక్టుకు మా పార్టీ వ్యతిరేకం కాదు. కొంతమంది తప్పుడు ప్రచారం చేస్తున్నారు. దీనిని నమ్మొద్దని ప్రజలను కోరుతున్నాం. కేంద్రంతో జరిగే పోరాటానికి అందరూ కలిసి రావాలని పిలుపునిస్తున్నాం. కాదని మీన మేషాలు లెక్కిస్తే ఈ పాలక పార్టీలు గోదాట్లో కలవటం ఖాయం.

**పాదయాత్రతో బాధితులకు అండ**


**పోలవరం నిర్వాసితుల సంఘం నాయకురాలు వాణిశ్రీ**

ఈ మహా పాదయాత్ర ఓట్ల కోసమో.. సీట్ల కోసమో కాదు. రాష్ట్ర ప్రభుత్వం మైదాన ప్రాంతాల్లో ఉన్న అన్ని జిల్లాలకు తాగునీటిని అందించడానికి పోలవరం ప్రాజెక్టు నిర్మిస్తా ఉంది. ఎనిమిది మండలాల్లో గిరిజనులు పూర్తిగా ఇల్లు, భూములు కోల్పోయిన వారిని ఆదుకునేందుకు ముందుకు రావడం లేదు. ఆర్. అండ్ ఆర్ ప్యాకేజీ గానీ, సహాయంగాని ప్రకటించలేదు. పోలవరం పోరుకేక మహాపాదయాత్ర 400 కిలోమీటర్ల వరకూ సాగింది. పాదయాత్ర నిర్వాసితులకు అండగా నిలిచేందుకే సాగుతోంది. జగన్మోహన్ రెడ్డి తగిన రీతిన స్పందించకుంటే నిర్వాసితుల ఆగ్రహాన్ని చవిచూస్తారు. ఎర్రజెండా పట్టుకుని న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తూనే ఉంటాం.

**కేంద్రంతో జగన్ మిలాఖత్**

**ఎన్.మహేశ్వరరావు, ఎపి మేథావుల సంఘం నాయకులు**

గిరిజనులు అడుగుతున్నది గొంతెమ్మ కోరిక కాదు. ప్రజా సమస్యల మీద మాట్లాడేది ఎర్రజెండా మాత్రమే. ఎమ్మెల్యేలు కూడా ప్రజా సమస్యల గురించి పట్టించుకోవడం లేదు. నిర్వాసితులకు ప్యాకేజీ ఇవ్వకుండా ప్రాజెక్టు పూర్తి చేయాలనుకోవడం అవివేకం. కేంద్రంతో మిలాఖత్‌తో జగన్ పాలిటిక్స్ చేస్తున్నాడు. రోజు తిట్టుకుంటూ రాష్ట్రంలో ప్రజా సమస్యలను గాలికి వదిలేశాడు. ఒకటి, రెండు ఎన్నికల తర్వాత కొన్ని పార్టీలు కనుమరుగవుతాయి. ఎర్రజెండా మాత్రం ఎన్నేళ్లయినా ఎగురుతూనే ఉంటుంది. రైతులు రోడ్డు మీద తిరుగుతా ఉన్నారు. యువకులు ఉద్యోగాలు లేకుండా ఖాళీగా ఉన్నారు. అయినా జగన్‌కు ఇది పట్టడం లేదు. కమ్యూనిస్టుల ప్రాధాన్యత అసెంబ్లీలో ఉంటేనే పేదలకు న్యాయం జరుగుతుంది.






**నిర్వాసితులకు న్యాయం జరగాలి**

**సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.రఘు**

పోలవరం నిర్వాసితులకు న్యాయం జరగాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు చేపట్టిన ఉద్యమానికి ప్రత్యేకంగా జేజేలు చెబుతున్నాం. పోలవరం ప్రాజెక్టు పూర్తయితే లబ్ధి పొందేది కృష్ణాజిల్లా ఒకటి. లక్షల ఎకరాలు పంటలు పండుతాయి. కానీ ప్రభుత్వాలు మారతున్నాయి గానీ ఈ సమస్య మాత్రం పరిష్కారం కానిదిగా మిగిలిపోయింది. పార్టీలు తగిన రీతిన స్పందించడం లేదు. గిరిజన వాసుల సమస్య పరిష్కారమైతే పోలవరం కాలువ సమస్య పూర్తిగా పరిష్కారం అవుతుంది. లక్ష కుటుంబాలు నిర్వాసితులు అవుతాయి. కాబట్టి వారి సమస్య ప్రథమంగా పరిష్కరించాల్సిందే. జిల్లాలో దాదాపుగా పోలవరం సమస్య పరిష్కారం కావాలని కోరుకుంటున్నారు. వారి దృష్టికి మేము తెచ్చేది పోలవరం పూర్తి కావాలంటే మీరు కూడా నిర్వాసితులకు అండగా నిలవాలి. ఈ జిల్లాలో పోలవరం కాలవ ముందుగా వచ్చింది. కాలువలో ఎకరాలు పోతున్నాయి కాబట్టి వారిని ఆదుకోవాలని సిపిఎం పెద్ద ఎత్తున పోరాటం చేసింది. విమానాశ్రయంలో భూములు పోయిన వారికి పూర్తిస్థాయిలో న్యాయం జరిగింది. వీరపనేనిగూడెంలో పరిశ్రమల పేరుతో తీసుకున్న భూములకు పూర్తిస్థాయిలో పరిహారం వచ్చేలా సిపిఎం పోరాటం చేసింది. రైతుల పక్షాన నిలబడి వారికి లక్షల రూపాయలు పరిహారం ఇప్పించింది. రాష్ట్రంలో ఎన్నికలు వస్తున్నాయి కాబట్టి రకరకాల కార్యక్రమాలు జరుగుతున్నాయి. కానీ ఎవ్వరు కూడా పోలవరం నిర్వాసితుల సమస్యలపై మాట్లాడకపోవడం బాధాకరం.

## నేడు విజయవాడకు మహాపాదయాత్ర

- రేపు ఉదయం 9 గంటలకు డాబాకొట్ల సెంటర్ నుంచి ప్రారంభం
- ఉదయం 10 గంటలకు బహిరంగ సభ
- హాజరవుతున్న సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు

**ప్రజాశక్తి-విజయవాడ :** సిపిఎం చేపట్టిన పోలవరం నిర్వాసితుల పోరుకేక మహాపాదయాత్ర నెల్లిపాక నుండి విజయవాడ సింగ్‌నగర్ కండ్రిక రోడ్డులోకి సోమవారం సాయంత్రం 5 గంటలకు ప్రవేశిస్తుంది. అదే ప్రాంతంలోని డాబాకొట్ల సెంటర్ వరకు మహాపాదయాత్ర సాగుతుంది. అక్కడ నుంచి మంగళవారం ఉదయం 9 గంటలకు డాబాకొట్ల సెంటర్ నుంచి ప్రారంభమయ్యే మహాపాదయాత్ర 10 గంటలకు విజయవాడ ధర్నా చౌక్‌కు చేరుకుంటుంది. జూన్ 20న ప్రారంభమైన ఈ మహాపాదయాత్ర 400 కిలోమీటర్లు పూర్తి చేసుకొని మంగళవారంనాడు ముగింపు సందర్భంగా విజయవాడ గాంధీనగర్‌లోని అలంకార్ సెంటర్ వద్ద ధర్నా చౌక్‌లో జరిగే బహిరంగ సభతో ముగుస్తుంది. సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు ఆపార్టీ ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ తెలిపారు. పార్టీ శ్రేణులు, వామపక్ష అభిమానులు, నగర వాసులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ మహాపాదయాత్ర, బహిరంగసభను విజయవంతం చేయాలని ఆయన కోరారు.




ప్రజానాట్యమండలి కళాకారుల నృత్యాలు



సభకు హాజరైన ప్రజలు, కార్యకర్తలు



## ఊరచెరువు అభివృద్ధి పనుల పరిశీలన

**ప్రజాశక్తి-జగ్గయ్యపేట :** జిల్లాలో ప్రముఖ పర్యటన కేంద్రంతో పాటు మేటి పట్టణంగా జగ్గయ్యపేటను అన్ని విధాలుగా అభివద్ధి చేయనున్నట్లు ప్రభుత్వ విప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను తెలిపారు. ఆదివారం స్థానిక చెరువు బజార్ నందు ఊర చెరువు అభివద్ధి పనులను సామినేని ఉదయభాను పరిశీలించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ నియోజకవర్గ అభివద్ధిలో ఎక్కడ రాజీ పడే ప్రసక్తే లేదని అన్నారు. నేడు జగనన్న పాలనలో అభివద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా ప్రగతి పథంలో ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. దానిలో భాగంగా జగ్గయ్యపేట నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్ళేందుకు అహర్నిశలు కషి చేస్తున్నట్లు తెలిపారు. 5 కోట్ల రూపాయల వ్యయంతో హైదరాబాదులోని ట్యాంకుబండ్ మాదిరిగా ఖమ్మంలోని లకారం పార్క్ వలె పట్టణంలోని చెరువును కేంద్రంగా సుందరీకరిస్తున్నామన్నారు. దానిలో భాగంగా చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ ,గ్రీనరీ, బోటు షికారు, లైటింగ్ తదితర హంగులతో సుందరవనంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. తద్వారా జిల్లాలో ప్రముఖ పర్యాటక కేంద్రంగా జగ్గయ్యపేటను సుందరీకరిస్తామని అన్నారు.

## మునేరు బ్రిడ్జిపై దుమ్ము ధూళి

- వాహనదారుల ఇబ్బంది



**ప్రజాశక్తి -నందిగామ :** నందిగామ మండలం పల్లగిరి రోడ్ లో ఉన్న పెద్ద బ్రిడ్జి పై రోడ్డు అంతా చాలా గుంటలు పడి వాహనాలు రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుంది. దుమ్ము ధూళి పేరుకుపోవడం వల్ల చాలామంది ఇబ్బంది పడుతు న్నారు. ఇసుక లారీల వల్ల దుమ్ము ధూళి లేచి వాహనదారుల కళ్లలో పడుతుంది. ఆర్ అండ్ బి ,రెవెన్యూ అధికారులుజ పట్టించు కోవడంలేదని పలువురు వాహనదారులు అంటున్నారు. అలాగే పెద్ద బ్రిడ్జి దాటిన తర్వాత టర్నింగ్ లో కంప బాగా పెరిగి ఎదురుగా వచ్చే వాహనాలు కనపడటం లేదని, ఇబ్బందిగా ఉంటోందన్నారు.ి సంబంధిత అధికారులు స్పందించి బ్రిడ్జిపై మరమ్మతులు చేపట్టి పారిశుధ్యం మెరుగుపరచాలని ప్రజలు కోరుతున్నారు.

## నేడు ప్రభుత్వ భూమి వేలం

**ప్రజాశక్తి-వత్సవాయి :** వత్సవాయి మండల పరిషత్తు కార్యాలయంలో ఈనెల మూడో తేదీన ప్రభుత్వ భూమి వేలంపాట నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సిహెచ్. చిన్నారావు తెలిపారు. కష్ణా జిల్లా జిల్లా పరిషత్ వారి ఆదేశాలు వత్సవాయి మండలంలో మక్కపేట గ్రామంలో ఒక సంవత్సరంనకు లీజుకి లేదాకౌలుకి ఇచ్చుటకు బహిరంగ వేలం పాట సోమవారం జిల్లా పరిషత్తు వారి ఆదేశాలకు మేరకు మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సర్వేనెంబర్ 218 బై మూడుఏలో ఒక ఎకరం 61 సెంట్లు ఒక ఎకరం 15000 రూపాయలు చొప్పున 61సెంట్లు కు 24150, అదేవిధంగా 218 /3%ఎ% ఒక ఎకరానికి 15000 చొప్పున 75 సెంట్లుసెంట్లుకు 11250, ఒక ఎకరం 75 సెంట్లు 26,250 పాటదారులు కట్టాలని తెలిపారు. ముందస్తుగా ధరావత్ 5000 రూపాయలు కట్టి పాటలో పాల్గొనాలని పేర్కొన్నారు. ఉదయం 10 గంటలకు వత్సవాయి మండల పరిషత్ కార్యాలయంలో హాజరు కావాలని తెలిపారు.

## పోరుకేక బృందానికి మధ్యాహ్న భోజన కార్మికులు విరాళం



విరాళం అందజేస్తున్న మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికులు

**ప్రజాశక్తి -నందిగామ :** సిపిఎం ఆధ్వర్యంలో పాదయాత్ర చేస్తున్న పోలవరం పోరు బాధితులకు నందిగామ పట్టణంలో మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికులు ఆదివారం విరాళాలు అందజేశారు . ఏపీ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి ఎన్ సి హెచ్ సుప్రజ సమక్షంలో మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికులు భారీ విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఎన్సిహెచ్ సుప్రజ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులు సమస్యల పరిష్కారం కోసం సిఐటియు నిరంతరం పోరాడుతోందన్నారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ కార్మికులకు కనీస వేతనాలు చెల్లించి ఐదవ తేదీ లోపు బిల్లులు చేయాలని డిమాండ్ చేశారు. వంట నిర్వహణకు ప్రభుత్వమే కోడిగుడ్లు గ్యాస్ వంట పాత్రలు రాగి జావా అందజేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికులపై రాజకీయ వేధింపులు అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నందిగామ మండల కార్యదర్శి కట్టారపు గోపాల్ మధ్యాహ్న భోజన ఏజెన్సీ పథకం నందిగామ మండల అధ్యక్షురాలు ఏ సుశీల, కార్యదర్శి తులశమ్మ కార్మిక నాయకులు మల్లేశ్వరి, హనుమంతరావు, నాగేంద్రమ్మ, పలువురు ఏజెన్సీ కార్మికులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా పోలవరం పోరుకేక మహాపాదయాత్ర

## బాపులపాడు, ఉంగుటూరు, గన్నవరంలో ఘనస్వాగతం


మాట్లాడుతున్న వి.కృష్ణయ్య


పరిహారం కోసం పాదయాత్ర...ప్రభుత్వం దిగొచ్చే దాకా ఆపేదేలేదు. .


న్యాయం కోసం..పోరాటం..అందుకే గిరిజన నృత్యం


గన్నవరం సభలో మాట్లాడుతున్న వి.శ్రీనివాసరావు


పోరాటానికి అండగా ఉంటాం...


న్యాయం కోసం..పోరాటం..


ప్రజాశక్తి సిబ్బంది సంఘీభావం




హక్కుల సాధన కోసం...కళాతోరణం


యాత్రకోసం...


పోరాటపథం..మా నినాదం






మండుటెండను లెక్కచేయక...


స్వాగతం పలుకుతున్న రైతులు

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి, గన్నవరం

పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు పరిహారం ఇచ్చిన తర్వాతే ప్రాజెక్టు పనులు పూర్తిచేయాలని కోరుతూ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు నేతృత్వంలో 'పోలవరం పోరుకేక' మహాపాదయాత్ర ఉత్సాహంగా కొనసాగుతోంది. కృష్ణాజిల్లాలోని బాపులపాడు, ఉంగుటూరు, గన్నవరం మండలాల్లోని పర్యటించిన అన్ని గ్రామాల్లోని ఆయా గ్రామాల ప్రజానీకం, రైతులు, కూలీలు, సిపిఎం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పూలవర్షం కురిపించారు. కొన్నిచోట్ల మహిళలు హారతులు ఇచ్చారు. 13వ రోజు మండుటెడను, వేడిగాలులను సైతం లెక్కచేయకుండా యాత్ర బృందం ముందుకు సాగింది. 13వ రోజు ఆదివారం బాపులపాడు మండలం హనుమాన్ జంక్షన్ నుంచి గన్నవరం వరకూ కొనసాగింది. అల్లూరు సీతారామరాజు, ఏలూరు, కృష్ణాజిల్లాలోని 11 మండలాల్లో యాత్ర పూర్తి చేసుకుంది.


అడుగడుగునా నీరాజనం...


పేదలకు అండగా ఎర్రదండు


రేషన్ బియ్యాన్ని పరిశీలిస్తున్న వి.శ్రీనివాసరావు


పోరాటమే మా ఆయుధం...

# ఆధునిక వైద్యంతో తగ్గిన శిశు మరణాలు

## రెయిన్‌బో హాస్పటల్స్ ఆధ్వర్యంలో జాతీయ సదస్సు

**ప్రజాశక్తి-హెల్త్ యూనివర్శిటీ:** శిశువైద్యంలో నూతన ఆవిష్కరణలతో భారత్ ప్రపంచానికే ఆదర్శంగా మారుతోందని రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్ హోల్‌టైం డైరక్టర్ డాక్టర్ దినేష్ కుమార్ చిర్ల అన్నారు. ఆదివారం స్థానిక నోవోటెల్ హెూటల్‌లో "నియోనటాల్ అండ్ పిడియాట్రిక్ ఎమర్జన్సీస్" అనే అంశంపై జాతీయ స్థాయి సదస్సు జరిగింది. ఈ సందర్భంగా దినేష్ కుమార్ మాట్లాడుతూ శిశువైద్య నూతన ఆవిష్కరణల్లో భారతీయ వైద్యులు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. నవశాజ శిశువులు హృద్రోగ సమస్యలతో పుడుతున్నారని గతంలో వారు జీవించే అవకాశాలు తక్కువగా ఉండేవన్నారు. అయితే రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్‌కు చెందిన డాక్టర్ నాగేశ్వరరావు కోనేటి కృషి ఫలితంగా కోనార్ ఎం.ఎఫ్ అనే పరికరం ప్రపంచానికి అందుబాటులోకి వచ్చిందని ఆయన తెలిపారు. నవజాత శిశువుల గుండెలకు ఏర్పడిన రంధ్రాలను పూడ్చడానికి ఈ పరికరం ఉపయోగపడుతుందని , ప్రపంచ వ్యాప్తంగా వాడుతున్న ఈ పరికరం పేటెంట్ హక్కు డాక్టర్ నాగేశ్వరరావుకు లభించిందని ఆయన తెలిపారు. రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్ మెడికల్ డైరక్టర్ డాక్టర్ ఎస్ రాంప్రసాద్ మాట్లాడుతూ శిశువుల ప్రాణాలు కాపాడడంలో కార్పోరేట్ వైద్య శాలలు కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. నియోనటాల్ సీజర్స్ అనే అంశంపై డాక్టర్ శ్రీకాంత్ దోమల మాట్లాడుతూ నవజాత శిశువుల రక్తనాళాల్లో ఏర్పడే సమస్యలకు ప్రస్తుతం అత్యాధునిక ఔషధాలు అందుబాటులో ఉన్నాయన్నారు. శిశువులకు ఐయొనైజింగ్ రేడియేషన్ తో పనిచేసే సి.టి స్కాన్‌లను ఉపయోగించే చేసే విషయంలో వైద్యులు అప్రమత్తంగా ఉండాలని ఒక సి.టి. స్కాన్ 400 ఎక్స్‌రేలతో సమానమని ఆయన చెప్పారు. అంతకు ముందు సదస్సును డాక్టర్ దినేష్ కుమార్ , మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా పరిశీలకుడు డాక్టర్ కె. బుచ్చిబాబు, ఇండియన్ అకాడమీ ఆఫ్ పిడియాట్రిక్స్ ప్రతినిధులు డాక్టర్ దుర్గా ప్రసాద్, డాక్టర్ ఆర్. వెంకటేశ్వరరావు, డాక్టర్ వై. సాయికిషోర్ ,ఎస్. రాంప్రసాద్ జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సదస్సులో డాక్టర్ వి. వంశీ శివరామరాజు, డాక్టర్ రమేష్ కోణంకి, డాక్టర్ రక్షయ్ శెట్టి తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్ యూనిట్ హెడ్ గుణశేఖరచౌదరి పాల్గొన్నారు.






## పోరుకేక పాదయాత్రకు సంఘీభావంగా నిధి వసూళ్లు

**ప్రజాశక్తి-విజయవాడ:** పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిపిఎం చేపట్టిన "పోరు కేక" మహా పాదయాత్రకు సంఘీభావంగా సిఐటియు, దాని అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం నగరంలోని పలు ప్రాంతాల్లో నిధి వసూళ్ళ జరిగింది. విజయవాడ సెంట్రల్ సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో కార్మికులు ఆదివారం రైల్వే స్టేషన్ మెయిన్ గేట్ పార్సిల్ ఆఫీస్ ఆటో స్టాండ్ వద్ద నిధి సేకరణ చేశారు. అలాగే కృష్ణలంక 22వ డివిజన్‌లో సిఐటియు నాయకులు, కార్యకర్తలు వీధి వీధికి తిరుగుతూ నిధి వసూళ్లు చేశారు. స్థానిక పిఎన్ బస్‌స్టేషన్, రాణిగారితోట సాయిబాబా గుడి సెంటర్లలో తూర్పు సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆటో కార్మికులు నిధిని వసూలు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్, అధ్యక్షులు ఎ వెంకటేశ్వరరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సెంటర్ సిటీ అధ్యక్షుల కె. దుర్గారావు, సెంట్రల్ సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎం హనుమంతరావు, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు ఆర్ సుబ్బరాజు, సిఐటియు తూర్పు సిటీ ఉపాధ్యక్షులు బత్తుల చిన్నారావు, నాయకులు తాతాసాంబయ్య, విజ్జి అప్పారావు, పి శ్రీనివాసరావు, ఆటో వర్కర్స్ యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి రూబెన్‌కుమార్, నాయకులు తమ్మిన చంద్రశేఖర్, భాస్కరరావు, పైడి రాజు, పి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# కంచికచర్లలో వైసిపికి ఝలక్

## మాగంటి, నెమలిపురితో పాటు పలువురు రాజీనామా

**ప్రజాశక్తి-కంచికచర్ల**

సార్వత్రిక ఎన్నికలకు గడువు దగ్గర పడుతుండటంతో నందిగామ నియోజకవర్గంలో వైసిపికి కీలక నేతలు ఝలక్ ఇచ్చారు. కంచికచర్ల మండలం పరిటాల గ్రామ పంచాయతీ పరిధిలోని నక్కలంపేట గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నాయకుడు, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ మాగంటి వెంకట రామారావు (అబ్బాయి), సొసైటీ అధ్యక్షుడు నెమలిపురి అమ్మారావు(గాంధీ) కొత్తపేట గ్రామానికి చెందిన వైసిపి రైతు విభాగం మాజీ కన్వీనర్ అబ్బూరి శివ నాగమల్లేశ్వరరావు, మున్నలూరు నాయకుడు సూర్యదేవర రాము, కర్ల వెంకటేశ్వరరావు తదితరులు ఆదివారం పార్టీ పదవులకు, సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఆదివారం నక్కలంపేట గ్రామంలో మాగంటి అబ్బాయి స్వగహంలో తన అనుచరులతో భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. ఈ సందర్భంగా మాగంటి అబ్బాయి, నెమలిపురి గాంధీ విలేకరులతో మాట్లాడారు. నక్కలంపేట గ్రామానికి చెందిన ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ మాగంటి వెంకట రామారావు తన అనుచరులతో కలిసి వైసిపి కి రాజీనామా చేస్తున్నట్లు విషయం తెలుసుకున్న పార్టీ అధినాయకత్వం బుజ్జగించే ప్రయత్నం చేసినా విఫలమైంది. ఆదివారం మాగంటి అబ్బాయిని బుజ్జగించేందుకు ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్‌కుమార్ స్వయంగా రంగంలోకి దిగినా ఫలితం లేకపోయింది. సొసైటీ అధ్యక్షుడు నెమలిపురి అమ్మారావు, ఇతర నాయకులు రాజీనామా చేయటంతో ఈ ప్రభావం నియోజకవర్గంలో ఎటు దారి తీస్తుందోనని వైసిపి అధినాయకత్వం డైలమాలో పడింది.

## మిరాకిల్ వెకేషన్స్ ప్రారంభం

**ప్రజాశక్తి-విజయవాడ:** ఇటీవల కాలంలో రాష్ట్రం నుంచి ఇతర ప్రాంతాలకు, దేశాలకు తీర్థయాత్రలు, పర్యాటక ప్రదేశాలు, వ్యాపారపరమైన పర్యటనలు చేసేవారి సంఖ్య పెరుగుతోందని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. నగరంలోని సీతా అపార్ట్మెంట్ మురళి ఫార్చ్యూన్ రోడ్ లో ఆదివారం ఢిల్లీ ప్రధాన కేంద్రంగా నిర్వహిస్తున్న మిరాకిల్ వెకేషన్స్ శాఖను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇతర దేశాలలో పర్యటించే సమయంలో వారికి అవసరమైన రవాణా, భద్రత, వసతి ఏర్పాట్లు, ఆకర్షణీయ వస్తువులు కొనుగోలు చేసే సమయంలో సంస్థ సిబ్బంది ఆయా ప్రాంతాలలో ఉండే వాస్తవిక వ్యాపారంతో పాటు పర్యాటకుల నమ్మకం చూరగొనడమే లక్ష్యంగా సంస్థను నిర్వహించాలని కోరారు. మిరాకిల్ వెకేషన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పూసల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఢిల్లీ, హైదరాబాద్ వంటి నగరాల్లో తమ సంస్థ ఇప్పటికే పర్యాటకులకు పలు ప్యాకేజీల ద్వారా సేవలందిస్తుందని, ఇక నుంచి విజయవాడలోనూ పర్యాటకులకు మెరుగైన సేవలు అందిస్తామన్నారు.

## మొదటిపేజీ తరువాయి

### పునరావాసం కల్పించే వరకు పోరుబాటే...

పంచాయతీలోని ఉమామహేశ్వరపురంలో యాత్రకు వ్యవసాయ కార్మికులు స్వాగతం పలికారు. శ్రీనివాసరావుకు మహిళలు వీర తిలకం దిద్దారు. యాత్ర బృందం సభ్యులకు మజ్జిగ అందజేశారు. అనంతరం పాదయాత్ర బాపులపాడు మండలం అంపాపురం మీదుగా ఉదయం 8 గంటలకు బయలుదేరిన యాత్ర మధ్నాహ్నం 12 గంటలకు తేలప్రోలుకు చేరింది. తేలప్రోలులో పార్టీ నాయకులు టి.వి.లక్ష్మణస్వామి, ఉంగుటూరు మండలకార్యదర్శి అజ్మీర వెంకటేశ్వరరావు, వెన్నూతల సర్పంచ్ తెల్లాకుల రామ్మోహనరావు, పార్టీ సీనియర్ నాయకులు పిల్లి రాజారావు, సలీమ్, భీమవరపు సుబ్బారెడ్డి తదితరులు స్వాగతం పలికారు. నాయకులకు వూ లమాలలు వేశారు. పొట్టిపాడులో పార్టీ నాయకులు, రైతులు స్వాగతం పలికారు. ఆత్కూరులో ఎన్టీఆర్ విగ్రహానికి సిపిఎం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పెద్ద ఆవుటపల్లిలో ఉపాధి కూలీలు, మహిళలు పెద్దఎత్తున స్వాగతం పలికారు. యాత్రబృంద నాయకులకు పూలమాలలు వేసి రెడ్ సెల్యూట్ చేశారు. అనంతరం చిన ఆవుటపల్లి మీదుగా పాదయాత్ర గన్నవరం చేరకుంది. పిన్నమనేని ఆసుపత్రి వద్ద గన్నవరం మండలానికి చెందిన సిపిఎం నాయకులు స్వాగతం పలికి నాయకులపై పూలవర్షం కురిపించారు. మధ్నాహ్నం తేలప్రోలు ఐటిఐ కాలేజీలో విరామం తర్వాత బయలుదేరిన యాత్ర పొట్టిపాడు, ఆత్కూరు, అవుటపల్లి మీదుగా గన్నవరం చేరుకుంది. ఆత్కూరులో తెలంగాణా సాయుధ పోరాట వీరుడు అన్నే రామారావు విగ్రహానికి వి.శ్రీనివాసరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గన్నవరం ఆర్టీసీ బస్టాండ్ వద్ద సిపిఎం గన్నవరం మండల నాయకులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. యాత్ర సారధి శ్రీనివాసరావుతో కలిసి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మంతెన సీతారామ్, సిహెచ్. బాబూరావు, వి.వెంకటేశ్వర్లు, వై.వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు వై.కేశవరావు, పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్. కృష్ణయ్య, కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆంద్ర మాల్యాద్రి, ఎపి కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.హరిబాబు, అల్లూరి సీతారామరాజు, ఏలూరు జిల్లా కార్యదర్శులు వి.కిరణ్, ఎ.రవి, సిఐటియు నాయకులు నాగమణి, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.రఘు, చౌటపల్లి రవి, కళ్ళం వెంకటేశ్వరరావు తదితరులు యాత్రలో నడిచారు. ఈ సందర్భంగా వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ 2013 భూ సేకరణ చట్టాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయకపోవటం దారుణమన్నారు. పోలవరం జాతీయ ప్రాజెక్టు అయినందున నిర్వాసితుల సమస్యను కూడా జాతీయ సమస్యగానే పరిగణించాలని డిమాండ్‌చేశారు. నిర్వాసితులకు న్యాయం జరిగే వరకూ వారికి మద్దతుగా పోరాటం చేస్తామన్నారు.

**నిర్వాసితుల ఉగ్రరూపాన్ని చూడొద్దు**

**సిపిఎం అల్లూరి సీతారామరాజు జిల్లా కార్యదర్శి కిరణ్**

పోలవరం నిర్వాసితులను చిన్నచూపు చూసిన పాలకులు భవిష్యత్‌లో తగిన మూల్యం చెల్లిస్తారని సిపిఎం అల్లూరి సీతారామరాజు జిల్లా కార్యదర్శి కిరణ్ చెప్పారు.బాపులపాడు మండలం వీరవల్లి ఎన్టీఆర్ బొమ్మ సెంటరులో జరిగిన సభలో ఆయన మాట్లాడారు. పోలవరం పోరుకేక మహాయాత్ర గత 13 రోజులుగా జరుగుతోందన్నారు. నిర్వాశితులు తమ బృందానికి అనేక సమస్యలు తెలియజేశారన్నారు. అయినా బాధితుల గోడు పాలకులకు వినిపించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. న్యాయమైన డిమాండ్లు పరిష్కరించమని కోరుతుంటే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ పెడచెవిన పెట్టడం సరి కాదన్నారు. ప్రాజెక్టు పూర్తి కావాలంటే ముందుగా నిర్వాసితులకు పూర్తిస్థాయిలో న్యాయం చేసి తర్వాత ప్రాజెక్టును పూర్తి చేయాలన్నారు. గిరిజనులే కదా..ఏమి చేయలేరని అనుకుంటే పొరపడినట్లే అవుతుందన్నారు. వారి ఉగ్ర రూపాన్ని చూస్తే పాలకులు తట్టుకోలేరన్నారు.

**పరిహారం అందించాకే ప్రాజెక్టును పూర్తిచేయాలి**

**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కష్ణయ్య**

పోలవరం ప్రాజెక్టు పూర్తయితే ఏపీ అంతటికి నీళ్లు అందుబాటులోకి వస్తాయని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కష్ణయ్య చెప్పారు. అయితే నిర్వాసితుల సమస్య పరిష్కరించిన తర్వాతే ప్రాజెక్టులు నిర్మాణం పూర్తి చేయాలని చట్టాలు చెబుతున్నా పాలకులు పెడచెవిన పెడుతున్నారన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద త్రీ గోర్జస్ ప్రాజెక్టు నిర్మాణానికి ముందే చైనా ప్రభుత్వం 10 లక్షల మందికి పునరావాస నగరాలను నిర్మించి ఇచ్చిందన్నారు. ఇంటికి ఒక ఉద్యోగం ఇచ్చిందన్నారు. రాష్ట్రంలో దీనికి భిన్నంగా పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి భూములు, గ్రామాలను త్యాగం చేసిన నిర్వాసితులకు న్యాయం చేయడానికి ప్రభుత్వాలు ముందుకు రావడం లేదన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కారణంగా లాభపడుతున్న మైదాన ప్రాంత ప్రజలు, నష్టపోతున్న నిర్వాసితుల పోరాటాలకు అండగా నిలవాలన్నారు.

**ఐదేళ్లపోరాటంతో పేదలకు ఇళ్లు సాధించాం**

**సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు**

కోడూరుపాడు పంచాయతీలోని ఉమామహేశ్వరపురంలో యాత్రకు వ్యవసాయ కార్మికులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు మాట్లాడుతూ ఉమామహేశ్వరపురంలో ప్రభుత్వ స్థలాల్లో ఇళ్ళు నిర్మించుకున్న వారికి అండగా పార్టీ ఆధ్వర్యంలో ఐదేళ్లుపాటు నిర్వహించిన పోరాటం విజయం సాధించిందన్నారు. ఇళ్ళు నిర్మించుకున్న వారికి పొజిషన్ సర్టిఫికెట్లను అధికారులు అందించారన్నారు.

**4న విజయవాడలో మహాధర్నా పోస్టర్లు అవిష్కరణ**

**ప్రజాశక్తి-గన్నవరం**

పోలవరం నిర్వాసితుల సమస్యల పరిష్కారం కోసం సాగుతున్న మహా పాదయాత్ర ముగింపు సందర్భంగా ఈనెల నాలుగో తేదీన ఉదయం 10 గంటలకు విజయవాడ ధర్నా చౌక్ సెంటర్లో జరిగే మహా ధర్నా పోస్టర్లను ఆదివారం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు విడుదల చేశారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు, అల్లూరు సీతారామరాజు జిల్లా కార్యదర్శి కిరణ్, మహిళా నాయకులు ఉన్నారు. మహాధర్నాలో సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు మాట్లాడారనీ, ప్రజలు, సిపిఎం, ప్రజా సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని వి.శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. తొలుత వీరవల్లి సెంటర్లో గిరిజనులు చేసిన నృత్యాలు అందరినీ అలరించాయి. సిపిఎం నేతలు కూడా వారితో కలిసి నృత్యాలు చేయడం విశేషం.

### పైసలిస్తేనే ఫైలు కదిలేది

జరుగుతున్నట్లు తెలుపుతున్నారు. దరఖాస్తు చేసుకున్న వారు పలుమార్లు కార్యాలయం చుట్టూ తిరిగి సంబంధిత ఉద్యోగిని కలవాల్సి వస్తుందని, అప్పుడు వారు ఓ రేటు నిర్ణయించి సదరు ఉపాధ్యాయుడికి చెబుతారు. అప్పుడు వారు అడిగింది ఇస్తే ఫైలు ముందుకు కదులుతుందనీ, లేకపోతే కదలదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్వచ్ఛంద ఉద్యోగ విరమణకు సంబంధించి రూ.25 వేలు నుంచి రూ.50 వేలు వరకు వసూలు చేస్తున్నట్లు ఉపాధ్యాయ వర్గాలు పేర్కొంటున్నాయి. విద్యాశాఖ అధికారుల లెక్కల ప్రకారం ఐదుగురు స్వచ్ఛంద పదవీ విరమణకు దరఖాస్తు చేసుకున్నట్లు తెలుపుతున్నారు. అయితే ఈ లెక్క కరెక్టేనా? లేక తక్కువ చేసి చెబుతున్నారో వారికే తెలియాలి. వీరిలో గడువు దాటిన దరఖాస్తులు ఎన్ని ఉన్నాయో గోప్యంగా ఉంది. ఇదంతా ఓ ఎత్తైతే ఈ శాఖ జిల్లా అధికారి వారానికి ఓ సారి కార్యాలయానికి రావడంతోనే చాలా వరకు ఫైళ్లు ముందుకు కదలడం లేదనేది ఆ శాఖ ఉద్యోగులే పేర్కొనడం గమనార్హం. ఏదేమైనా జిల్లా అధికారి ప్రతి రోజూ కార్యాలయానికి వస్తే ఇలాంటి ఆరోపణలు తగ్గే అవకాశం ఉంటుందని ఉద్యోగ వర్గాలు చర్చించుకుంటున్నాయి.

# ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి : ప్యాఫ్టో

**ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)**

దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ఫ్యాప్టో డిప్యూటీ సెక్రటరీ జనరల్ సాయి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఆదివారం ఓ ప్రయివేట్ పంక్షన్ హాలులో జరిగిన ఉమ్మడి జిల్లా ఫ్యాప్టో సదస్సుకు ముఖ్య అతిధిగా హాజరైన ఆయన మాట్లాడారు. ప్రతి జనవరిలో డిఎస్సీ ద్వారా ఉపాధ్యాయుల నియామకాలు చేస్తామని, అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లోపు సిపిఎస్ రద్దు చేస్తామని, సకాలంలో డీఏలు, మెరుగైన పిఆర్సి ఇస్తామని, కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని, ఉద్యోగ, ఉపాధ్యాయులతో స్నేహపూరితంగా ఉంటామని హామీ ఇచ్చిన ప్రస్తుత ముఖ్యమంత్రి అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఎపి జెఎసి సెక్రెటరీ జనరల్, ఫ్యాప్టో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు. జి.హృదయరాజు మాట్లాడుతూ విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాశ్ వైఖరి మార్చుకోవాలన్నారు. ఉపాధ్యాయులను బోధనేతర పనులనుండి మినహాయించి స్వేచ్ఛాయుత – బోధనకు ఉపాధ్యాయులకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఫ్యాప్టో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎబి రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ సి పి ఎస్ విధానాన్ని పునరుద్దరించాలని, జీ.పి.యస్ ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు అంగీకారం కాదన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా జిల్లా ఫ్యాప్టో చైర్మన్ బి.లంకేష్ మాట్లాడుతూ శాస్త్రీయమైన, చట్టబద్ధమైన పి.ఆర్ సిని నియమించాలన్నారు. ఈకార్యక్రమంలో కృష్ణా. ఎన్టీఆర్ జిల్లాల ఫ్యాప్టో స్టీరింగ్ కమిటీ సభ్యులు రాజేంద్ర ప్రసాద్, బి.కనకారావు, పిఇమ్మానుయేల్, ఏ ఆర్ అస్లాం, ఎ.సుందరయ్య, డి.రవీంద్ర ప్రసాద్, డి.అశోక్ కుమార్, కార్యవర్గ సభ్యులు జె.లెనిన్‌బాబు, సాంబశివరావు కె.శేషగిరి, కె.శ్రీనివాస్, ఎపిటిఎఫ్ రాష్ట్ర నాయకులు కెఎం సోమేశ్వరమ్మ, యు టి ఎఫ్ రాష్ట్ర కార్యర్శులు కె.ఎ.ఉమామహేశ్వర రావు , ఎస్ పి. మనోహర్, ఎస్‌టియు రాష్ట్ర కమిటీ కన్వీనర్ కొమ్ముప్రసాద్ తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## శాకాంబరి అలంకారం

**ప్రజాశక్తి గుడ్లవల్లేరు**



మండలంలోని వేమవరం గ్రామములో వేంచేసి యున్న కొండలమ్మ అమ్మవారి దేవస్థానములో ఆదివారం అమ్మవారికి వివిధ రకములైన కూరగాయలతో మరియు పండ్లతో అమ్మవారికి శాకాంబరి అలంకారం నిర్వహించారు. తదనంతరం విచ్చేసిన భక్తులకు నీరాజన మంత్రపుష్పములు, తీర్థ ప్రసాదాలు వితరణ జరిగినది. ఈ కార్యక్రమములో ధర్మకర్తల మండలి చైర్మన్ శేషం వీర వెంకట కష్ణమూర్తి మరియు దేవస్థాన కార్యనిర్వహణాధికారి కానూరి సురేష్ బాబు మరియు సభ్యులు కొమ్మనబోయిన. రవి శంకర్ గారు, వల్లూరు. వెంకటరావు, డోకాల భాగ్యలక్ష్మి పాల్గొన్నారు. మరియు ఆదివారం సందర్భంగా అమ్మవారిని సుమారు 25,000 మంది భక్తులు దర్శించుకొని, అమ్మవారికి పాలపొంగళ్ళు సమర్పించి వారి యొక్క మొక్కుబడులు తీర్చుకొనియున్నారు. శాకాంబరి అలంకారం మరియు ఆదివారం సందర్భంగా అమ్మవారి దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## వైసీపీ నేతల ఆర్థిక సాయం

**ప్రజాశక్తి - ఘంటసాల**

అగ్నిప్రమాదంలో ఇంటితో సహా సర్వం కోల్పోయిన ఆటో డ్రైవర్ కొడాలి వెంకటేశ్వర రావు కుటుంబానికి వైసీపీ నేతలు ఆర్థిక సాయం అందచేశారు. ఘంటసాల మండలం దేవరకోట ఎస్సీ కాలనీకి చెందిన వెంకటేశ్వరరావు – చిన్ని దంపతులు ఇరువురు కుమారులతో కలసి ఒంటి నిట్టాడి ఇంట్లో నివసిస్తున్నారు. ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో వెంకటేశ్వరరావు ఇల్లు కాలిపోవడంతో కుటుంబ సభ్యులు కట్టుబట్టలతో మిగిలారు. విషయం తెలుసుకున్న ఘంటసాల మండలం వైసీపీ ఎస్సీ, బీసీ నేతలు స్పందించి బాధితులకు రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని ఆదివారం అందించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ అధికారులతో మాట్లాడి పక్కా గహం మంజూరు చేసేలా కషి చేస్తామన్నారు. అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన వెంకటేశ్వరరావు కుటుంబానికి దాతలు, స్వచ్ఛంద సంస్థలు ఆదుకోవాలని కోరారు. ఆర్థిక సాయం చేసిన వారిలో వైస్ ఎంపీపీ కుంపటి నాగేంద్రబాబు, చిట్టూర్పు, ఘంటసాల, దేవరకోట, ఘంటసాలపాలెం, కొడాలి ఎంపీటీసీలు కొడాలి నాగార్జున, దిరిశం వెంకట లక్ష్మీ, కొప్పుల రాములమ్మ, కొల్లూరి విజయ, కొండేటి నీలవేణి, తెలుగురావుపాలెం సర్పంచ్ రాచూరి ప్రసాద్ బాబు, వైసీపీ మండల కార్యదర్శి దిరిశం పిచ్చేశ్వరరావు, పార్టీ నేతలు కుంపటి శరత్ బాబు, చిట్టూరి రమేష్, దోనే వెంకటేశ్వరరావు, పడమట వీర కుమార్, మునిపల్లి బుజ్జి ఉన్నారు. ఈ కార్యక్రమంలో కొప్పుల మునేశ్వరరావు, కొడాలి యువరాజు, దిరిశం శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## యలమర్రులో జగనన్న సురక్ష కార్యక్రమం



**ప్రజాశక్తి పెదపారుపూడి**

రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష విధానమును పామర్రు శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ గ్రామస్తులకు వివరించారు. 11 రకాల ధ్రువపత్రాలను ఉచితంగా అందించడానికి మండలంలోని యలమర్రు గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం అర్జీ పెట్టుకున్న వ్యక్తులకు ధ్రువపత్రాలను తన చేతుల మీదుగా రాత్రి అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోగం సురేష్, వైసిపి సీనియర్ నాయకులు గోళ సోమేశ్వరరావు, జాజుల చిన్నారి ఆ గ్రామ సచివాలయ కన్వీనర్ ఎస్. శ్యామల, గ్రామ సర్పంచ్ కొల్లూరు అనూష, ఎంపీడీవో టి. సీతామహాలక్ష్మి తహసిల్దార్ వి. నాగభూషణం, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## వీర్రాజుకు కొల్లు రవీంద్ర పరామర్శ

**ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)**

వైసీపీ కార్పొరేటర్ వేధింపులు భరించలేక శానిటేషన్ వర్కర్ యర్రంశెట్టి వీర్రాజు ఆత్మహత్యాయత్నం చేసుకున్న సంఘటన శనివారం మచిలీపట్నంలో చోటు చేసుకుంది. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వీర్రాజుని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర ఆదివారం పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అనంతరం రవీంద్ర మాట్లాడుతూ మొన్న ఉల్లింగి పాలెంలో నివాసం ఉంటున్న సచివాలయం ఉద్యోగి లక్ష్మీ ప్రసన్న మహిళా పోలీస్, వైసిపి నాయకుల వేధింపులు భరించలేక సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి నివాసం వద్దే నిరసన తెలియజేసినా దిక్కులేకుండా పోయిందన్నారు. అవనిగడ్డ, గుడివాడలలో అంగన్వాడీ టీచర్‌ను వేధింపులకు గురిచేశారన్నారు. మచిలీపట్నంలో వైసీపీ కార్పొరేటర్ వేధింపులు భరించలేక శానిటేషన్ వర్కర్‌గా పనిచేస్తున్న యర్రంశెట్టి వీర్రాజు ఆత్మహత్యాయత్నం చేసుకోవటం ఆందోళన కల్గిస్తోందన్నారు. టిడిపి నాయకులు పిప్పళ్ళ వెంకట కాంతారావు, బొడ్డు శ్రీను, బొడ్డు ప్రసాద్, టిడిపి నాయకులు, నాయకులు, కార్యకర్తలు పరామర్శించిన వారిలో ఉన్నారు.

## 'సహకార సంఘాలతో సుస్థిరాభివృద్ధి'

**ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)**

సుస్థిర అభివద్ధి లక్ష్య సాధన సహకార సంఘాల ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని కృష్ణాజిల్లా సహకార అధికారి వి.వి.ఫణి కుమార్ పేర్కొన్నారు. 101 అంతర్జాతీయ సహకార దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం జిల్లా సహకార అధికారి వారి కార్యాలయం వద్ద సప్తవర్ణ సహకార పతాకాన్ని జిల్లా సహకార అధికారి ఎగుర వేశారు. ఈ సందర్భంగా ఫణి కుమార్ మాట్లాడుతూ 'సుస్థిర అభివృద్ధి కోసం సహకార సంఘాలు" అనే నినాదంతో ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ సహకార దినోత్సవాన్ని ఈనెల ఒకటో తేదీన ఘనంగా జరుపు కుంటున్నానన్నారు. కేంద్ర ప్రభుత్వంలో నూతనంగా ఏర్పాటైన సహకార మంత్రిత్వ శాఖ ద్వారా 'సహకారం ద్వారా శ్రేయస్సు' పేరుతో నిర్వహిస్తున్న ప్రధాన కార్యక్రమాల గురించి వివరించారు. ప్రతి పంచాయతీలో మల్టీ పర్పస్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఏర్పాటు, సహకార సంఘాల కంప్యూటరీకరణ, ఈ సేవలు మొదలగు కార్యక్రమాలు చేపట్టి, సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకై సహకార రంగం ద్వారా జరుగుతున్న కృషిని వివరించారు. విభాగ సహకార అధికారి వారి కార్యాలయం, వద్ద కూడా సహకార జెండా ఎగురవేసి అంతర్జాతీయ సహకార దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహకార యూనియన్ విద్యాధికారి కే.బి. రంగరాజు,జిల్లా సహకార ఆడిట్ అధికారి వారి కార్యాలయం, విభాగ సహకార అధికారి వారి కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## కార్పొరేటర్‌ను తక్షణమే అరెస్ట్ చేయాలి

**ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)**

మచిలీపట్నంలో మున్సిపల్ కార్మికుడు ఆత్మహత్యాయత్నానికి కారకుడైన వైసీపీ పార్టీకి చెందిన 36వ వార్డు కార్పొరేటర్ ఎం.రాంప్రసాద్‌ను తక్షణమే అరెస్ట్ చేయాలనీ, బాధితులకి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు అనుబంధం) రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె. నాగభూషణం, కె.ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు. తమ ప్రాణాలను ఫణంగా పెట్టి ప్రజలకు సేవలు అందిస్తున్న మునిసిపల్ కార్మికులను వేధింపులకు గురి చేస్తూ, మానసిక వేధనకు కారకులు అవుతున్న అధికార పార్టీ నాయకులపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. గత రెండు నెలల క్రితం గుంటూరు నగరంలో కూడా ఇదే రకమైన ఘటన చోటుచేసుకుందన్నారు. అనేక ప్రాంతాల్లో అధికార పార్టీ నాయకుల వేధింపులు నిత్య కృత్యంగా మారాయన్నారు. డిమాండ్ చేసిన వారిలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ కష్ణా జిల్లా గౌరవ అధ్యక్షులు బూర. సుబ్రహ్మణ్యం, జిల్లా ప్రధాన కార్యదర్శి డి.నాగమల్లేశ్వరరావు, మచిలీపట్నం యూనియన్ అధ్యక్షులు సిహెచ్ బుల్లెమ్మలు ఉన్నారు.

## అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత

### కూడేరు గ్రామ సర్పంచ్ వీర్ల నాగరాజు

**ప్రజాశక్తి-పమిడిముక్కల**



రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం నిరంతరం అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తోందని పమిడిముక్కల మండలం కూడేరు గ్రామ పంచాయతీ సర్పంచ్ వీర్ల నాగరాజు చెప్పారు. ఆయన ప్రజాశక్తికి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. రాష్ట్రప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష పథకం ద్వారా అర్హులందరికీ న్యాయం జరుగుతోందన్నారు. కూడేరు గ్రామంలోని ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించటానికి ప్రాధాన్యత ఇస్తున్నానన్నారు. పామర్రు ఎమ్మెల్యే కైలా అనిల్ కుమార్ గడపగడపకు కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యల పరిష్కరిస్తున్నారని చెప్పారు. పమిడిముక్కల మండల పరిషత్ పాలకవర్గం, అధికారుల సహాయ సహకారాలతో గ్రామాభివృద్ధికి పాటుపడుతున్నానని చెప్పారు.

## 'భవిష్యత్తుకు గ్యారెంటీ' చైతన్య యాత్ర

**పెదపారుపూడి :** భవిష్యత్తుకు గ్యారెంటీ చైతన్య యాత్ర పెదపారుపూడి గ్రామంలో రెండవ రోజు కొనసాగింది. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జి వర్ల కుమార్ రాజా ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వర్ల మాట్లాడుతూ రాష్ట్రం అన్ని రంగాల్లో వెనకబడి ఉన్నందున, నిత్యవసర వస్తువులు ఆకాశాన్ని అంటుతున్నందున, ప్రజల భవిష్యత్తు అయోమయంలో పడిందని అన్నారు. ఈ పరిస్థితులలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని, రాష్ట్ర ప్రజలను అభివద్ధి పథంలో నడిపించాలన్న ఆకాంక్షతో ప్రజా భవిష్యత్తుకు టిడిపి గ్యారెంటీగా పనిచేస్తున్నదని పేర్కొన్నారు. చంద్రబాబు ఇచ్చిన పిలుపుమేరకు గ్రామాలలో ఇంటి, ఇంటికి వెళ్లి ప్రజలకు వ్యతిరేకంగా పాలన సాగిస్తున్న విధానాలను వివరించారు. ఏ సమయంలో ఎన్నికలు వచ్చిన తమకు ఒక అవకాశం ఇచ్చి రాష్ట్రాన్ని ప్రగతి పదములో నడిపించడానికి ముఖ్యమంత్రిగా చంద్రబాబును చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని వర్ల ప్రజలను వేడుకున్నారు. అనంతరం గ్రామానికి చెందిన సుమారు వందమంది కార్యకర్తలు గ్రామ సర్పంచ్ సమీరా కిషోర్ ఆధ్వర్యంలో టీడీపీలో చేరినట్లు కిషోర్ ఒక తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## దుర్గమ్మకు సారె

**గన్నవరం :** గన్నవరం బ్రాహ్మణ పరిషత్ ద్వారా కేసరపల్లిలోని కనక దుర్గమ్మ దేవాలయంలో ఆదివారం అమ్మవారికి ఆషాఢ సారే ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పన్యారం విష్ణు మూర్తి, కప్పగంతు లక్ష్మణ శాస్త్రి, గోపరాజు సత్య పవన్ కుమార్,మామిల్లపల్లి వేంకట సుబ్బారావు, తిమ్మరాజు వెంకట సుబ్బారావు వకుళ, శేషు కుమార్, బ్రాహ్మణ పరిషత్ సభ్యులు పాల్గొన్నారు.



## రోటరీ క్లబ్ గవర్నర్‌గా రావూరి

**ప్రజాశక్తి-విజయవాడ అర్బన్:** పోలియో రహిత ప్రపంచం కోసం రోటరీ క్లబ్ అందించిన సేవలు స్వచ్ఛంద సంస్థల్లో రారాజుగా నిలిపిందని 3020 రోటరీ ఇంటర్నేషనల్ జిల్లా నూతన గవర్నర్ రావూరి వెంకట సుబ్బారావు అన్నారు. బందరు రోడ్డులోని ఏ ప్లస్ కన్వెన్షన్ సెంటర్లో ఆదివారం జరిగిన ఓ కార్యక్రమంలో పూర్వపు గవర్నర్ జివి రామారావు నుంచి ఆయన బాధ్యతలు స్వీకరించారు. గౌరవ అతిథిగా పూర్వపు గవర్నర్ ఎ.కె.ఎస్.భాస్కరరామ్, ముఖ్యఅతిథిగా ఎల్.సత్యనారాయణ రోటరీ క్లబ్ లక్ష్యాలను వివరించారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ రోటరీ క్లబ్‌కు ఉన్న విశ్వసనీయత, పేరు ప్రతిష్టలను నిలిపేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తానని చెప్పారు. మహిళా పారిశ్రామికవేత్తలను గుర్తించడం, అక్షరాస్యత, గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం, గిరిజన ప్రాంతాల్లో బాలబాలికలకు విద్యాపరంగా సహాయ సహకారాలు అందించడం తమ క్లబ్ ముందున్న ప్రధాన కర్తవ్యమన్నారు. రోటరీ క్లబ్‌లోని సభ్యులు ఆయా ప్రాంతాల అవసరాలను దృష్టిలో పెట్టుకొని కార్యక్రమాల రూపకల్పన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ మిడ్ టౌన్ క్లబ్ అధ్యక్షులు సాధు విఆర్ ప్రసాద్, కార్యదర్శి జి.వి. సుబ్బారావు, చలువాది మల్లికార్జున రావు, విద్యావేత్త ఎం.సి. దాస్, కె.వెంకటేశ్వరరావు, పి.డి.జి.ఎం.వి. ప్రసాద్, శ్యాం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మస్తాన్ జన్మదిన వేడుకలు

**ప్రజాశక్తి-నందిగామ:** నందిగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మహమ్మద్ మస్తాన్ జన్మదిన వేడుకలు ఆదివారం నందిగామ ఎంఎల్‌ఎ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. నందిగామ ఎంఎల్‌ఎ మొండితోక జగన్‌మోహన్‌రావు సమక్షంలో మస్తాన్ కేక్ కట్ చేశారు. తొలుత నందిగామ ఎఎంసి కార్యాలయంలో, 6వ వార్డులో మస్తాన్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. మస్తాన్ జన్మదిన సందర్భంగా భారీ ఎత్తున బాణా సంచా కాల్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి పట్టణ కన్వీనర్ దొంతిరెడ్డి దేవేందర్‌రెడ్డి, నందిగామ ప్రభుత్వాస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ గుడివాడ సాంబశివరావు, కో-ఆప్షన్ సభ్యులు ఎం.వై.దాసు, నందిగామ సోసైటీ అధ్యక్షలు పాములపాటి రమేష్ పాల్గొన్నారు.

## 'ఈ నగరానికి ఏమైంది' చిత్రానికి ఆదరణ

**ప్రజాశక్తి-విజయవాడ అర్బన్:** ఈ నగరానికి ఏమైంది చిత్రం రీ రిలీజ్ విజయవంతంగా ప్రదర్శింపబడుతున్న సందర్భంగా ఆదివారం బెంజిసర్కిల్ వద్ద గల ట్రెండ్‌సెట్ మాల్లో చిత్ర యూనిట్ ప్రేక్షకులతో కొద్దిసేపు ముచ్చటించింది. అనంతరం దర్శకుడు తరుణ్ భాస్కర్ విలేకరులతో మాట్లాడుతూ గోవా ట్రిప్‌కు వెళ్లే నలుగురు చిన్ననాటి స్నేహితుల ఆధారంగా ఈ నగరానికి ఏమైంది చిత్రాన్ని నిర్మించి 2018 జూన్‌లో రిలీజ్ చేశామని, అప్పట్లో ప్రేక్షకుల వద్ద నుండి మంచి స్పందన లభించిందని తెలిపారు. అయితే ఇటీవల ఈ చిత్రాన్ని ఒకటి లేదా రెండు రోజులు సినిమా ప్రదర్శిద్దామని రీ రిలీజ్ చేశామని, ప్రేక్షకుల వద్ద నుండి మంచి స్పందన లభించడంతో చిత్రాన్ని కొనసాగిస్తున్నామని తెలిపారు. తన తొలిచిత్రం పెళ్లిచూపులు చిత్రం కూడా విజయవాడ నుండే విజయయాత్ర ప్రారంభించామన్నారు. తన మూడో చిత్రం క్రీడా కోలా చిత్రం ఇప్పటికే పూర్తయిందని త్వరలో విడుదల చేయనున్నామని క్రైమ్ కామెడీగా చిత్రం రూపొందుతుందని తెలిపారు. సురేష్ మూవీస్ జిల్లా మేనేజర్ ఎం.వి.ఎస్.భగవాన్ మాట్లాడుతూ ఈ నగరానికి ఏమైంది చిత్రాన్ని గత నెల 29న రిలీజ్ చేశామని, ఇంకా కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రెండ్ సెట్ మాల్ మేనేజర్ కిషోర్, చిత్ర నిర్మాతలు వివేక్, సాయికృష్ణ పలువురు పాల్గొన్నారు.



# నత్తనడకన 'నాడు నేడు' పనులు

**ప్రజాశక్తి-నందిగామ**

పాఠశాలలు పున:ప్రారంభమైనప్పటికీ నందిగామ నియోజకవర్గంలో నాడు-నేడు పనులు నత్తనడక నడుస్తున్నాయి. ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని పాలకులు, అధికారులు చెప్పుతున్న మాటలకు, క్షేత్ర స్థాయిలో జరుగుతున్న పనులకు పొంతన ఉండటం లేదు. నిధుల కోత, విడుదల జాప్యం పనులు ముందుకు సాగటం లేదు. అదనపు తరగతి గదుల భవన నిర్మాణాలు, మరుగుదోడ్లు, వంట గదులు, ప్రహరీ గోడ నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయి. రెండో దశ నాడు-నేడు పనులు నత్తనడక సాగుతుండటంతో పలు విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాల్లో నాడు-నేడు రెండో దశ 241 పాఠశాలలకు రూ.94.45 కోట్లు మంజూరు అయినాయి. నందిగామ మండలంలో 31 పాఠశాలలకు రూ.14.18 కోట్లు, కంచికచర్లలో 36 పాఠశాలలకు 10.46 కోట్లు, చందర్లపాడు మండలంలో 40 పాఠశాలలకు 18.70 కోట్లు, వీరులపాడు మండలంలో 22 పాఠశాలలకు 8.89 కోట్లు, జగ్గయ్యపేట మండలంలో 57 పాఠశాలలకు 21.53 కోట్లు, పెనుగంచిప్రోలు మండలంలో 31 పాఠశాలలకు 11.41 కోట్లు, వత్సవాయి మండలంలో 24 పాఠశాలలకు 9.28 కోట్లు మంజూరు అయ్యాయి.

ప్రభుత్వం సిమెంటు, గ్రీన్ బోర్లు, రంగులు సరాఫరా చేసింది. నిర్మాణాలు ప్రారంభమైన తర్వాత బిల్లులు సకాలంలో రాకపోవటంతో కొన్ని నెలలుగా పనులు నిలిచిపోయాయి. సిమెంటు గడ్డ కడుతుంది. పలు చోట్ల అధికారుల ఒత్తిడి మేరకు ప్రధానోపాధ్యాయులు స్వంత నిధులు వెచ్చించి పనులు చేపడుతున్నారు. ప్రభుత్వం నిధులు విడుదల చేసినా కమిటీల ఖతాలకు సక్రమంగా జమ కావటం లేదు. ఒక వేళ వచ్చినా గతంలో చేసిన పనులకు సరిపోతున్నాయని వాపోతున్నారు. నగదు లేక టాపీ మేస్త్రీలు, కూలీలు పనులు చేసేందుకు ముందుకు రావటం లేదు. ఖాతాల్లో నగదు లేక ఉన్నతాధికారుల ఒత్తిడితో పనులు మొక్కుబడిగా చేస్తున్నారు. మొదటి విడత పనుల్లో నాసిరకమైనపనులు చేశారనే ఆరోపణలు ఉన్నాయి. ప్రస్థుతం పాఠశాల కమిటీలు చేయాల్సినపనులను కొన్ని ప్రాంతాల్లో అధికార పార్టీ నాయకులు చేస్తుండటంతో పనులు నాణ్యత లోపిస్తున్నాయని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. వర్షాకాలం ప్రారంభం కావటంతో వాన జల్లులకు బడి ఆవరణలో కూర్చోవాల్సి వస్థోందని విద్యార్థులు ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు. నందిగామ జిల్లా పరిషత్ పాఠశాలలో 1300 విద్యార్థులు ఈ ఏడాది చేరడటంతో తరగతి గదులు చాలక చెట్ల కింద కూర్చొని చదువుకుంటున్నారు. ఈ పాఠశాలలో నాడు-నేడు రెండో దశలో గత ఏడాది కోటి 20 లక్షలు విడుదల అయినా అదనపు గదులు నిర్మాణాలు ఒక కొలిక్కి రాలేదు. కిందటేడాది రూ.కోటి 20 లక్షల వ్యయంతో మొదటి దశ నాడు-నేడు పనులు పూర్తయ్యాయి.



నందిగామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నత్తనడక సాగుతున్న నాడు-నేడు అదనపు తరగతి గదులు

# ఎల్ఐసి పరిరక్షణకు పోరాటాలు : కిషోర్




**ప్రజాశక్తి-విజయవాడ అర్బన్**

ప్రభుత్వ రంగ ఎల్ఐసి, జిఐసిలను రక్షించడానికి పోరాటాన్ని కొనసాగిస్తామని సౌత్ సెంట్రల్ జోన్ ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ జాయింట్ సెక్రటరీ జి. కిషోర్ అన్నారు. ఆదివారం గవర్నరుపేట, ఎల్ఐసి ఆఫ్ ఇండియా, సిటీ బ్రాంచ్-1 ఆవరణలో ఎఐఐఇఎ 73వ ఆవిర్భావ దినోత్సవం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా 'పోరాటాలు, త్యాగాలు - విజయాలు, కర్తవ్యాలు' అనే అంశంపై సెమినార్ జరిగింది. కిషోర్ మాట్లాడుతూ ఎల్ఐసి (1956) ఏర్పడటానికి, 5 సంవత్సరాల ముందుగానే (1951) ఏర్పడిన ఏకైక సంస్థ ఏఐఐఈఏ అన్నారు. ఏఐఐఈఏ స్థాపించిన తర్వాత, అప్పటి 245ప్రైవేట్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలను స్వాధీనం చేసుకోవడం ద్వారా బీమా పరిశ్రమను జాతీయం చేయాలని మొట్ట మొదటగా డిమాండ్ చేశారన్నారు. దాని ప్రకారం ఎల్ఐసి ఆఫ్ ఇండియా 1956లో స్థాపించబడిందని అన్నారు. అప్పటి నుండి ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఇన్సూరెన్స్ ఉద్యోగులకు, మెరుగైన జీవన ప్రమాణాలను సాధించడానికి ఎన్నో పోరాటాలను చేసి, అనేక విజయాలను సాధించిందని తెలియచేశారు. ప్రభుత్వ రంగ ఎల్ఐసి, జిఐసిలను రక్షించేందుకు అనేక పోరాటాలు, కార్యక్రమాలను చేపట్టిందన్నారు. ఎల్ఐసి ఐపిఓని తీవ్రంగా వ్యతిరేకించిందని తెలిపారు. ప్రభుత్వ రంగాన్ని ప్రైవేటీకరించడాన్ని, ముఖ్యంగా బీమా రంగాన్ని ప్రైవేటీకరించడాన్ని వ్యతిరేకిస్తూ తమ సంస్థ పోరాటం కొనసాగిస్తుందని కిషోర్ తెలిపారు. బ్యాంక్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఎపి జనరల్ సెక్రటరీ అజయ్ కుమార్, మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్, జనరల్ సెక్రటరీ, యు.వి.కష్ణయ్య, బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్, జాయింట్ సెక్రటరీ బాలాజీ, సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, ఎల్ఐసి, వర్కింగ్ ఉమెన్ కోఆర్డినేషన్ కమిటీ మచిలీపట్నం కన్వీనర్ భవానీదేవి, యూనియన్ డివిజన్ నాయకులు చిలకలపూడి కళాధర్, ఎన్.ఎమ్.కె.ప్రసాద్, షేక్ రహీముద్దీన్, వి.ఆర్.ఎన్.ఠాగూర్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## 4న మినీ జాబ్‌మేళా

**ప్రజాశక్తి-ఎడ్యుకేషన్:** నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో మినీ జాబ్‌మేళాను నిర్వహించడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 4వ తేదీ మంగళవారం ఉదయం 10 గంటల నుంచి నగరంలోని గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాలలో గల జిల్లా ఉపాధి కేంద్రంలో జరిగే ఈ జాబ్ మేళాలో పదవ తరగతి, ఇంటర్మీడియట్, ఐ.టి.ఐ, డిప్లొమా, డిగ్రీ, బి-టెక్ మరియు పోస్ట్ గ్రాడ్యుయేషన్ అర్హత కలిగిన విద్యార్థులు ఈ అవకాశన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మినీ జాబ్ మేళాలో 4 ప్రముఖ కంపెనీల ప్రతినిధులు పాల్గొంటారన్నారు. జాబ్ మేళాకు హాజరైన అభ్యర్థులను కంపెనీ ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించి ఎంపిక చేస్తారని కలెక్టర్ ఢిల్లీరావు ఆ ప్రకటనలో తెలిపారు. అసక్తి కలిగిన అభ్యర్థులు https://tinyurl.com/Minijune ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు కోసం 9700092606, 9603368324 నెంబర్లకు సంప్రదించాలని సూచించారు.

# ప్రభాకరరావు పోరాట పటిమ స్ఫూర్తిదాయకం

## సంతాప సభలో వక్తలు

**ప్రజాశక్తి-తిరువూరు**

విద్యార్థి దశ నుండి కడవరకు అకింతభావంతో పేదల పక్షాన ఉద్యమించిన మర్సకట్ల ప్రభాకరరావు నిబద్ధత, పోరాట పటిమ అందరికీ స్ఫూర్తిదాయకమని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బి.ఆర్.తులసీరావు, ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ, మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామిదాస్ కొనియాడారు. సిపిఎం సీనియర్ నాయకులు, విస్సన్నపేట మాజీ జడ్పిటిసి, విద్యార్థి, ప్రజా ఉద్యమ నాయకుడు ప్రభాకరరావు సంతాప సభ తిరువూరు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సిపిఎం పట్టణ కార్యదర్శి ఎం.నాగేంద్రప్రసాద్ అధ్యక్షతన ఆదివారం జరిగింది. ప్రభాకరరావు చిత్రపటానికి జనవిజ్ఞాన వేదిక జిల్లా గౌరవ అధ్యక్షులు డాక్టర్ వల్లభనేని రవీంద్ర పూలమాలేసి నివాళులర్పిం చారు. అనంతరం తులసీరావు, డి.వి.కష్ణ మాట్లాడుతూ 8వ తరగతిలోనే ఎస్ఎఫ్ఐ జెండా చేతపట్టి ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులకు అండగా నిలబడి వారి పక్షాన పోరాడిన వ్యక్తి ప్రభాకరరావు అన్నారు. అక్కడినుండి వెనకడుగు వేయకుండా ఒకపక్క విద్యార్థుల సమస్యలపై మరోపక్క ఎర్రజెండా చేతబట్టి బడుగు బలహీన వర్గాల కోసం విరామంలేని పోరాటాలు నిర్వహించి ఎందరికో ఆదర్శప్రాయంగా నిలిచారన్నారు. వ్యవసాయ కూలీలు, రైతులు, కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాడి అలుపెరగని నాయకుడిగా ప్రభాకరరావు పేరు తెచ్చుకోవడం అభినందనీయమని టిడిపి తిరువూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ శావల దేవదత్తు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పల్లెపాటి శ్రీనివాసరావు, తిరువూరు పంచాయతీ చైర్పర్సన్ గతం కస్తూరి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు సానికొమ్ము నాగేశ్వరడ్డి, మండల కార్యదర్శి సాంబారు వెంకటేశ్వరరావు, ఐద్వా నాయకురాలు స్థానికమ్మ కుమారి, సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తూము కృష్ణయ్య, వైసిపి పట్టణ అధ్యక్షులు చలమాల సత్యనారాయణ, బీఎస్పీ నియోజకవర్గ కన్వీనర్ వందనకుమార్, ఎ.కొండూరు మాజీ ఎంపీపీ వాసు మునియ్య పాల్గొన్నారు.




మాట్లాడుతున్న తులసీరావు